SmartPrep

# డిసెంబర్ 2019 కరెంట్ అఫైర్స్

## తెలుగులో

SmartPrep.in

# డిసెంబర్ 2019 కరెంట్ అఫైర్స్


| S No | అంశం | పేజీ సంఖ్య |
|---|---|---|
| 1 | అంతర్జాతీయం | 3-5 |
| 2 | జాతీయం | 6-17 |
| 3 | రాష్ట్రీయం | 18-25 |
| 4 | ఆర్థిక రంగం | 26-28 |
| 5 | నియామకాలు | 29-30 |
| 6 | అవార్డులు | 31-32 |
| 7 | వార్తల్లో వ్యక్తులు | 33-36 |
| 8 | వార్తల్లో ప్రదేశాలు | 37-37 |
| 9 | నివేదికలు & సర్వేలు | 38-38 |
| 10 | క్రీడలు | 39-45 |
| 11 | మరణాలు | 46-46 |
| 12 | సైన్స్ అండ్ టెక్నాలజీ | 47-49 |


SmartPrep.in

# 1.అంతర్జాతీయం

¤ తమ దేశ రాజకీయాల్లో చైనా ప్రమేయాన్ని నిరోధిస్తూ తైవాన్ చట్టసభ 'చొరబాటు నిరోధక చట్టాన్ని' ఆమోదించింది.

¤ సిరియా, మయన్మార్‌లలో జరిగిన యుద్ధ నేరాలపై విచారణ కోసం ఐక్యరాజ్యసమితి 2020 సంవత్సరానికి తన బడ్జెట్‌లో 307 కోట్ల డాలర్లు కేటాయించింది. ఇలా యుద్ధ నేరాల విచారణకు ఐరాస నిధులు కేటాయించడం ఇదే తొలిసారి. 2019 జూన్‌లో ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపన కోసం ఐరాస 600 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ప్రకటించింది.

¤ మాన్యుయల్ మర్రేరో (56) క్యూబా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. మర్రేరో 2004 నుంచి పర్యాటక శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. 1959-76 మధ్యకాలంలో విప్లవ నాయకుడు ఫిడెల్ క్యాస్ట్రో ప్రధానిగా వ్యవహరించారు. దేశంలో అధ్యక్ష తరహా పాలన వచ్చి, క్యాస్ట్రో అధ్యక్షుడైన అనంతరం ప్రధాని పదవిని రద్దు చేశారు. 40 ఏళ్ల అనంతరం ప్రధానమంత్రి పదవిని తాజాగా పునరుద్ధరించారు.

¤ అఫ్గానిస్థాన్ అధ్యక్ష ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ రెండోసారి విజయం సాధించారు. సెప్టెంబరు 28న జరిగిన ఎన్నికలు జరిగాయి. ఈ మేరకు ప్రాథమిక ఫలితాల్లో ఆయనకు 50.64 శాతం ఓట్లు వచ్చాయి. తుది ఫలితాలను ప్రకటించాల్సి ఉంది.

¤ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్ (ఎన్‌డీఏఏ) -2020 బిల్లుపై సంతకం చేశారు. అంతరిక్ష దళం (స్పేస్ ఫోర్స్) ఏర్పాటు కోసం దీన్ని ఉద్దేశించారు. ఈ దళానికి తొలి అధిపతిగా ఎయిర్‌ఫోర్స్ జనరల్ జాన్ రేమండ్ వ్యవహరిస్తారు. అంతరిక్ష దళం కోసం ఎన్‌డీఏఏ 738 బిలియన్ డాలర్ల (సుమారు రూ.52.44 లక్షల కోట్ల) విలువైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. 1947లో అమెరికా వైమానిక దళం ఏర్పాటైంది. దాని ఆధ్వర్యంలో మరో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి.

¤ భారత జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంత్యుత్సవాలను పురస్కరించుకుని అమెరికా కాంగ్రెస్‌లో 'గాంధీ- కింగ్ స్కాలర్లీ ఎక్స్ఛేంజ్ ఇనీషియేటివ్ యాక్ట్' పేరిట ఒక బిల్లును ప్రవేశపెట్టారు. అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ కింద గాంధీ-కింగ్ ఫౌండేషన్ ఏర్పాటు, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారికత మొదలైన అంశాలపై కృషి చేసే స్వచ్ఛంద సంస్థలకు సహకారం, మేధావులతో విద్యా వేదిక నిర్వహణ ఈ బిల్లు లక్ష్యాలు.

¤ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను పదవి నుంచి తొలగించేందుకు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానంపై ప్రతినిధుల సభలో చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ సభ్యులు ప్రవేశపెట్టిన ఈ తీర్మానం ప్రతినిధుల సభతోపాటు సెనెట్‌లో కూడా ఆమోదం పొందితే అభిశంసన ప్రక్రియ పూర్తవుతుంది.

¤ రాజ్యాంగాన్ని సస్పెండ్ చేయడం, నిబంధనలకు విరుద్ధంగా ఎమర్జెన్సీ విధించడం ద్వారా దేశ ద్రోహానికి పాల్పడ్డారంటూ పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్‌కు ప్రత్యేక కోర్టు మరణశిక్ష విధించింది. ఒక మాజీ సైనిక పాలకుడికి మరణశిక్ష విధించడం ఆ దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటైన ప్రత్యేక న్యాయస్థానంలోని త్రిసభ్య ధర్మాసనం 2-1 మెజార్టీతో ఈ తీర్పు చెప్పింది. అనారోగ్యం కారణంగా 76 ఏళ్ల ముషారఫ్ ప్రస్తుతం దుబాయ్‌లో ప్రవాస జీవితం గడుపుతున్నారు. 1999లో నాటి ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్‌ను పదవీచ్యుతుడిని చేయడం ద్వారా ముషారఫ్ అధికారాన్ని దక్కించుకున్నారు. 2001 నుంచి 2008 వరకూ పాక్ అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. ఆ సమయంలో ఆయన పలువురు న్యాయమూర్తులను జైలుకు పంపారు.

¤ దక్షిణ సూడాన్‌లో పనిచేస్తున్న 850 మంది భారత శాంతి పరిరక్షకులకు ప్రతిష్ఠాత్మక ఐక్యరాజ్యసమితి (ఐరాస) పతకం లభించింది. ఘర్షణలతో అట్టుడుకుతున్న ఆ దేశంలో శాంతి పరిరక్షణకు, స్థానిక ప్రజలకు సహకరించడంలో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది.

¤ దక్షిణాఫ్రికా ఎన్నికల సంఘం వద్ద 'ద హిందూ యూనిటీ మూవ్‌మెంట్' (హెచ్‌యూఎం) అనే పేరుతో ఒక రాజకీయ పార్టీ నమోదైంది. దక్షిణాఫ్రికా హిందూ ధర్మ సభ అధ్యక్షుడు రామ్ మహరాజ్ హెచ్‌యూఎం జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు.

¤ ఐరాస విడుదల చేసిన ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) నివేదిక - 2019లో ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో భారత్ 129వ స్థానంలో నిలిచింది. నార్వే, స్విట్జర్లాండ్, ఐర్లాండ్ తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. పాకిస్థాన్ 152వ స్థానంలో ఉంది. ఈ జాబితాను 189 దేశాలతో రూపొందించారు. చివరి స్థానంలో నిలిచిన దేశం - నైగర్.

» 2018లో ఈ సూచీలో మన దేశం 130వ స్థానంలో ఉంది. 1.3 బిలియన్ల నిరుపేదల్లో 28 శాతం మంది భారత్‌లో ఉన్నారు.

¤ ప్రపంచవ్యాప్తంగా 2018లో ఆయుధ విక్రయాలు 5% మేర పెరిగినట్లు 'స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రీ)' తన తాజా నివేదికలో పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం అమ్మకాల్లో అమెరికా ప్రథమ స్థానంలో నిలిచింది. భారత కంపెనీల విక్రయాలు తగ్గాయి.

» ప్రపంచంలోని వంద అతిపెద్ద ఆయుధ తయారీ సంస్థల టర్నోవర్ 42వేల కోట్ల డాలర్లు కాగా వీటిలో అమెరికా కంపెనీల వాటా 59 శాతం (24,600 కోట్ల డాలర్లు) ఉంది.

» వంద అతిపెద్ద ఆయుధ కంపెనీల్లో భారత సంస్థలు: 3. వీటి ఆయుధ విక్రయాల విలువ: 590 కోట్ల డాలర్లు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే 6.9 శాతం తగ్గుదల నమోదైంది. ప్రభుత్వ రంగంలోని ఆయుధ కర్మాగార బోర్డు (ఓఎఫ్‌బీ)లో 27 శాతం మేర విక్రయాలు తగ్గడమే దీనికి కారణం.

¤ మాతృభాష కానప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్ విస్తృతంగా మాట్లాడే దేశాల్లో నెదర్లాండ్స్ అగ్రస్థానంలో నిలిచింది. ఆంగ్లేతర మాతృభాషను కలిగిన దేశాల్లో ఇంగ్లిష్ బాగా మాట్లాడే ప్రజల సంఖ్య ప్రాతిపదికన రూపొందించిన ఈ 'ఆంగ్లభాషా ప్రావీణ్య సూచీ-2019' ప్రకారం స్వీడన్ రెండోస్థానంలో, నార్వే మూడో స్థానంలో ఉన్నాయి. భారత్ 34వ స్థానంలో నిలిచింది. 'ఈఎఫ్ ఎడ్యుకేషన్ ఫస్ట్' అనే సంస్థ ఈ వివరాలను ప్రకటించింది. వివిధ దేశాల్లో నిర్వహించిన ఉచిత ఆన్‌లైన్ పరీక్షల ఆధారంగా అక్కడి ప్రజల ఆంగ్లభాషా ప్రావీణ్యాన్ని మదింపు చేశారు.

¤ శాంతియుత ప్రపంచం కోసం ఐక్యరాజ్యసమితిలో చేసిన కృషికి కైరాత్ అబ్దాఖ్‌మనోవ్ (కజకిస్థాన్), దౌత్యవేత్త నికోలస్ ఎమ్లియోవ్ (సైప్రస్), ఫ్రాంటియెస్క్ రుజికా (స్లొవేకియా), వోలోదిమిర్ యెల్‌చెంకోలకు (ఐరాసలో ఉక్రెయిన్ శాశ్వత ప్రతినిధి) 'ద దీవాలీ- పవర్ ఆఫ్ వన్' పురస్కారాలు దక్కాయి. 'దౌత్యంలో ఆస్కార్'లుగా పరిగణించే ఈ పురస్కారాలను ఐరాస ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విజేతలకు ప్రదానం చేశారు. అమెరికాలోని దీవాలీ ఫౌండేషన్ ఈ అవార్డులను ప్రారంభించింది.

¤ చైనా ప్రభుత్వం వీఘర్ ముస్లిం మైనార్టీలను అక్రమంగా నిర్బంధించడాన్ని ఖండిస్తూ అమెరికా ప్రతినిధుల సభ (దిగువ సభ) వీఘర్ మానవ హక్కుల విధానం చట్టం-2019 పేరుతో రూపొందించిన బిల్లును ఆమోదించింది. ఎగువసభ సెనేట్ ఇంతకుముందే దీనికి ఆమోదం తెలిపింది. చైనా ప్రభుత్వం జింగ్‌యాంగ్ రాష్ట్రంలోని దాదాపు 10 లక్షలమంది వీఘర్ ముస్లింలను సామూహికంగా నిర్బంధ కేంద్రాల్లో పెట్టింది.

# ౨.జాతీయం

¤ మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ వరుసగా నాలుగోసారి దేశంలో అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిచింది. కేంద్రం విడుదల చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ లీగ్ ౨౦౨౦ ర్యాంకుల్లో కోల్‌కతా చివరి స్థానంలో ఉంది.

¤ భారత సైనిక దళాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'త్రివిధ దళాల అధిపతి' (సీడీఎస్) పదవిలో ఉండేవారికి గరిష్ఠ వయోపరిమితిని ౬౫ ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం సైన్యం, నౌకాదళం, వాయుసేన అధిపతులు గరిష్ఠంగా మూడేళ్లపాటు లేదా ౬౨ ఏళ్ల వయసు వచ్చే వరకు (ఏది ముందయితే అది) పదవుల్లో కొనసాగుతున్నారు. వారిలో ఎవరైనా సీడీఎస్‌గా నియమితులైతే, ౬౫ ఏళ్ల వరకు ఆ పదవిలో కొనసాగేందుకు వీలుగా సైన్యం, నౌకాదళం, వాయుసేన సర్వీసు నిబంధనలను రక్షణ శాఖ తాజాగా సవరించింది.

¤ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'గగనయాన్' ప్రాజెక్టులో రవుర్కెలా ఉక్కు కర్మాగారం (ఆర్ఎస్‌పీ) ఉక్కును వినియోగించనున్నారు. ఇందుకోసం తొలి దశలో భాగంగా 30.5 టన్నుల మరాజింగ్ ఉక్కు పలకలను ఆర్ఎస్‌పీ పంపించింది. మరాజింగ్ ఉక్కు చాలా ప్రత్యేకమైనది. అందులో నికెల్, కోబాల్ట్, మాలిబ్డినమ్, టైటానియం, అల్యూమినియం కలిసి ఉంటాయి. సాధారణంగా ఉక్కుకు దృఢత్వం పెరిగేకొద్దీ దానిలో సాగే గుణం తగ్గుతుంది. దీనికి భిన్నంగా మరాజింగ్ ఉక్కు చాలా దృఢంగా ఉన్నప్పటికీ సాగే గుణాన్ని కోల్పోదు.

¤ ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరెన్ ఝార్ఖండ్ రాష్ట్ర 11వ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాంచీలోని మొర్హాబాది మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. 44 ఏళ్ల హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి. గతంలో ఆయన ౨౦౦౯-౨౦13 మధ్య ఉప ముఖ్యమంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారు.

¤ ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని అందుకున్నారు. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనకు అవార్డు ప్రదానం చేశారు.

¤ భారత విశిష్ట ప్రాధికార గుర్తింపు సంస్థ (ఉడాయ్) ఆధార్ కార్డుల జారీలో 1౨5కోట్ల మార్కును దాటింది. అంటే ప్రస్తుత దేశ జనాభాలో దాదాపు ౯3 శాతం మందికి ఆధార్ కార్డులు ఉన్నాయి. ఇప్పటివరకు 331కోట్ల ఆధార్ అప్‌డేట్లను విజయవంతంగా చేసినట్లు పేర్కొంది. అంటే సగటున రోజుకు 3 నుంచి 4 లక్షల ఆధార్ అప్‌డేట్‌లను ఉడాయ్ ప్రాసెస్ చేస్తోందని వెల్లడించింది. ప్రపంచంలోనే అతి పెద్ద బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ అయిన ఆధార్‌ను ౨౦౦౯లో ప్రవేశపెట్టారు.

¤ ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్‌లో జాతీయ గిరిజన నృత్యోత్సవం ప్రారంభమైంది (డిసెంబరు 29 వరకు జరగనుంది). ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశంలోని 24 రాష్ట్రాలు, ఉగాండా, మాల్దీవులు, బెలారస్, బంగ్లాదేశ్, శ్రీలంక, థాయ్‌లాండ్ దేశాల నుంచి నృత్యకారుల బృందాలు ఈ ఉత్సవంలో పాల్గొంటున్నాయి.

¤ అందరికీ ఇళ్ల నిర్మాణంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు 20 లక్షలు, తెలంగాణకు 2.15 లక్షల ఇళ్లు మంజూరుచేసినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ తెలియజేసింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) ప్రగతిపై కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ ఒక నివేదికను విడుదల చేశారు. దాని ప్రకారం పీఎంఏవై (యూ) కింద 1.12కోట్ల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోగా 2015 నుంచి 2019 డిసెంబరు 27 నాటికి 1.03 కోట్ల ఇళ్లను మంజూరు చేశారు. 20 లక్షల ఇళ్ల మంజూరుతో ఏపీ తొలి స్థానంలో నిలిచింది.

¤ దేశంలో ప్రతి ఏడుగురిలో ఒక్కరు మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. బిల్ మెలిండా గేట్స్ ఫౌండేషన్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసీఎంఆర్), కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ పరిశోధక విభాగం సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించాయి. 2017 చివరి నాటికి మన దేశంలో 19.7 కోట్ల మంది మానసిక వ్యాధుల బారిన పడ్డారు. 1990 నుంచి 2017 మధ్య కాలంలో వీరి సంఖ్య రెట్టింపు అయ్యింది. దక్షిణాది రాష్ట్రాల్లో మానసిక రుగ్మతల కేసుల సంఖ్య పెరుగుతోందని ఈ అధ్యయనంలో తేలింది.

¤ ప్రధాని నరేంద్ర మోదీ 'అటల్ భూ జల్ పథకం' (అటల్ జల్)ను దిల్లీలో ప్రారంభించారు. భూగర్భ జలాల సక్రమ వినియోగానికి ఉద్దేశించిన పథకమిది. మహారాష్ట్ర, హరియాణా, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక- ఈ ఏడు రాష్ట్రాలకు చెందిన 78 జిల్లాల్లోని 8,300 గ్రామాల్లో భూగర్భ జలవనరులను పెంచడం ఈ పథకం లక్ష్యం.

¤ సుపరిపాలన దినోత్సవం సందర్భంగా కేంద్రం విడుదల చేసిన సుపరిపాలన సూచీలో 5.05 మార్కులతో ఆంధ్రప్రదేశ్ 5, 4.83 మార్కులతో తెలంగాణ 11వ స్థానాల్లో నిలిచాయి. కేంద్రమంత్రి జితేంద్రసింగ్ దిల్లీలో ఈ సూచీని ఆవిష్కరించారు. వ్యవసాయం - అనుబంధ రంగాలు, వాణిజ్యం, పరిశ్రమలు, మానవవనరుల అభివృద్ధి, ప్రజారోగ్యం, ప్రభుత్వ మౌలిక వసతులు, సదుపాయాలు, ఆర్థిక పాలన, సామాజిక సంక్షేమం, అభివృద్ధి తదితర అంశాలను పరిగణిస్తూ శాస్త్రీయంగా దీన్ని రూపొందించారు. దీనికి సంబంధించిన ముసాయిదా నివేదికను కేంద్రం 2018 నవంబరు 6న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పంపింది. వాటి నుంచి లభించిన స్పందన ఆధారంగా సుపరిపాలన సూచీని సిద్ధం చేశారు. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను పెద్ద, చిన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలుగా వర్గీకరించారు. అందులో పెద్ద రాష్ట్రాలు 18, చిన్న రాష్ట్రాలు 11 (జమ్మూ- కశ్మీర్ ఇందులోనే

ఉంది), ఏడు కేంద్రపాలిత ప్రాంతాలున్నాయి. ఎంపిక చేసుకున్న పది పాలనాంశాలకు ఒక్కో దానికి ఒక్కో మార్కు చొప్పున మొత్తం పది మార్కులకు ర్యాంకింగ్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పెద్ద రాష్ట్రాల విభాగంలో ఉన్నాయి.

» వ్యవసాయ, అనుబంధ రంగాలు:

ఆంధ్రప్రదేశ్ (0.48 స్కోర్) 6వ స్థానం.

తెలంగాణ (0.29 స్కోర్) 17వ స్థానం

» పరిశ్రమలు, వాణిజ్యం:

ఆంధ్రప్రదేశ్ (0.94) 2వ స్థానం

తెలంగాణ (0.93) 3వ స్థానం

» మానవ వనరుల అభివృద్ధి:

ఆంధ్రప్రదేశ్ (0.58) 9వ స్థానం

తెలంగాణ (0.55) 11వ స్థానం

» ప్రజారోగ్యం:

ఆంధ్రప్రదేశ్ (0.63) 7వ స్థానం

తెలంగాణ (0.63) 8వ స్థానం

» మౌలిక వసతులు, సదుపాయాలు:

తెలంగాణ (0.70) 6వ స్థానం

ఆంధ్రప్రదేశ్ (0.66) 8వ స్థానం

» ఆర్థిక పాలన:

తెలంగాణ (0.63) 3వ స్థానం

ఆంధ్రప్రదేశ్ (0.55) 7వ స్థానం

» సామాజిక సంక్షేమం, అభివృద్ధి:

ఆంధ్రప్రదేశ్ (0.57) 3వ స్థానం

తెలంగాణ (0.46) 8వ స్థానం

¤ 1999 నాటి కార్గిల్ యుద్ధంలో సత్తా చాటిన మిగ్-27 లోహ విహంగాలకు భారత వాయుసేన డిసెంబరు 27న వీడ్కోలు పలకనుంది. జోధ్‌పుర్ వైమానిక స్థావరం నుంచి ఏడు మిగ్-27లు చివరిసారిగా గగనవిహారం చేస్తాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఈ యుద్ధవిమానాల ప్రస్థానానికి ముగింపు పలికినట్లే. ప్రస్తుతం ఏ దేశంలోనూ ఇవి వినియోగంలో లేవు. భారత వైమానిక దళంలో దీన్ని 'బహుదుర్'గా వ్యవహరిస్తారు.

¤ హిమాచల్‌ప్రదేశ్‌లోని రోహ్‌తంగ్ సొరంగ మార్గానికి దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పేరు పెట్టనున్నట్లు రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది. వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు 2000 సంవత్సరం జూన్ 3న రోహ్‌తంగ్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.

¤ కేంద్ర ప్రభుత్వం జాతీయ జనాభా పట్టిక (ఎన్‌పీఆర్)లో మార్పులు చేర్పులు చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు 2021 జనాభా లెక్కల సేకరణకు రూ.12,700 కోట్లు కేటాయిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో జనగణనకు రూ.8,754.23 కోట్లు, ఎన్‌పీఆర్‌కు రూ.3,941.35 కోట్లను కేటాయిస్తారు.

¤ సైన్యం, నౌకాదళం, వాయుసేనకు కలిపి త్రివిధ దళాధిపతి పదవి (చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్-సీడీఎస్)ని కొత్తగా సృష్టించడానికి భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. మూడు దళాల పక్షాన ప్రధానమంత్రికి, రక్షణ మంత్రికి ఈ అధికారే ఏకైక సలహాదారుగా వ్యవహరిస్తారు. కీలక రక్షణ, వ్యూహాత్మక అంశాలపై సలహాలిస్తారు.

¤ రైల్వేబోర్డు పునర్‌వ్యవస్థీకరణకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఛైర్మన్‌తో కలిసి బోర్డులో ఇకపై 8 మందికి బదులు అయిదుగురే ఉంటారు. ఆపరేషన్స్, వ్యాపారాభివృద్ధి, మానవ వనరులు, మౌలిక సదుపాయాలు-ఆర్థిక వ్యవహారాలకు ఒక్కో సభ్యుడు ఉంటారు. ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్, ఇంజినీరింగ్ సర్వీస్... ఇలా వేర్వేరుగా ఉన్న 8రకాల అఖిల భారత సేవల స్థానంలో ఇండియన్ రైల్వే సర్వీస్ అనే ఒకే ఒక్క క్యాడర్ ఉంటుంది. 2018-19లో మంజూరైన పది ప్రాజెక్టులకు రూ.627.40 కోట్ల విడుదలకు కేంద్ర కేబినెట్ సమ్మతి తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్వదేశ్ దర్శన్ పథకం కింద అదనంగా రూ.1854.67 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. 2015లో ప్రారంభమైన ఈ పథకం కింద దేశంలో కోస్తా సర్క్యూట్ సహా 15 పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేయనున్నారు.

¤ ఆర్మీ మేజర్ అనూప్‌సింగ్ పుణెలోని ఇంజినీరింగ్ కళాశాల తోడ్పాటుతో 'సర్వత్ర' అనే బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్‌ను రూపొందించారు. ఈ ఆవిష్కరణకు ఆయన సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ నుంచి ఆర్మీ డిజైన్ బ్యూరో (ఏడీబీ) ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు.

¤ విద్యా బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతిభావంతంగా వినియోగించడంలో విశేష కృషి చేసిన 43 మంది ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ (ఎన్ఐసీటీ)-2017 అవార్డులను అందజేసింది. దిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సంజయ్ ధోత్రే విజేతలకు పురస్కారాలను ప్రదానం చేశారు. తెలంగాణ నుంచి చిలుక ఉమారాణి (లాలాగూడ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల), దేవనపల్లి నాగరాజు (గజ్వేల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల); ఆంధ్రప్రదేశ్ నుంచి టి.వజ్రనరసింహారెడ్డి (అనంతపురం జిల్లా, కదిరి మున్సిపల్ స్కూల్) పురస్కారాలు గెలుచుకున్నారు.

¤ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని పెట్టుబడులు, వృద్ధి అంశాల కేబినెట్ కమిటీ (సీసీఐజీ)' తొలిసారిగా దిల్లీలో సమావేశమైంది. కమిటీ సభ్యులైన అమిత్ షా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, పీయూష్ గోయెల్ హాజరయ్యారు.

¤ ఝార్ఖండ్ శాసనసభ ఎన్నికల్లో ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) - కాంగ్రెస్ - ఆర్జేడీ కూటమి విజయం సాధించింది. కూటమి నేతగా హేమంత్ సోరెన్ రెండోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించనున్నారు. 81 స్థానాలున్న శాసనసభలో ప్రభుత్వ ఏర్పాటుకు 41 స్థానాలు అవసరం. జేఎంఎం 30 చోట్ల, కాంగ్రెస్ 16 స్థానాల్లో, ఆర్జేడీ ఒక స్థానంలో గెలవడంతో ఆ కూటమికి 47 స్థానాలు వచ్చాయి. ఒంటరిగా పోటీ చేసిన భాజపా 25 స్థానాల్లో విజయం సాధించింది. మిగిలిన 9 స్థానాల్లో ఇతర పార్టీలు గెలుపొందాయి.

» సార్వత్రిక ఎన్నికల తర్వాత మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగ్గా రెండు చోట్ల భాజపా గెలవలేకపోయింది. గత ఏడాది రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను కోల్పోయిన ఆ పార్టీ ఇటీవల మహారాష్ట్రలో అతిపెద్ద పార్టీగా అవతరించినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. దేశంలో ఇప్పుడు ఏడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ సొంతంగానో, సంకీర్ణ భాగస్వామిగానో అధికారంలో ఉంది.

» 2019 మే సార్వత్రిక ఎన్నికల్లో ఝార్ఖండ్‌లో 55% ఓట్లు సాధించిన భాజపాకు ప్రస్తుత శాసనసభ ఎన్నికలకు వచ్చేసరికి 33% ఓట్లు పోలయ్యాయి.

» ఫలితాల అనంతరం ఝార్ఖండ్ ముఖ్యమంత్రి రఘుబర్‌దాస్ (భాజపా) తన రాజీనామా లేఖను ఆ రాష్ట్ర గవర్నర్ ద్రౌపది ముర్ముకు అందజేశారు.

¤ దేశంలో అక్షరాస్యత రేటును పరిశీలిస్తే అక్షరాస్యులైన పురుషుల సంఖ్య 77.15%గా నమోదైంది. మహిళల్లో 57.93% అక్షరాస్యులు ఉన్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఏడేళ్లకు పైబడిన వారి అక్షరాస్యతపై నిర్వహించిన అధ్యయనానికి సంబంధించిన వివరాలను కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. అక్షరాస్యత విషయంలో కేరళ

అన్ని రాష్ట్రాల కంటే ముందు నిలిచింది. మహిళా అక్షరాస్యతలో రాజస్థాన్ దేశంలోనే చివరి స్థానంలో ఉంది. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న తెలుగు రాష్ట్రాలు అక్షరాస్యతలో వెనుకంజలో ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యులైన పురుషులు 69.38 శాతం, మహిళలు 51.54%. పురుషులు దేశంలో 31వ స్థానంలో, మహిళలు 29వ స్థానంలో నిలిచారు.

¤ నాబార్డు ఛైర్మన్‌గా హర్షకుమార్‌భన్వాలాను కొనసాగించాలని కేంద్రం నిర్ణయించింది. డిసెంబరు 18తో ఆయన పదవీకాలం ముగిసింది. దీన్ని తదుపరి ఉత్తర్వులు జారీచేసేంతవరకూ కొనసాగించాలన్న కేంద్ర నియామకాల కేబినెట్ కమిటీ నిర్ణయం మేరకు సిబ్బంది వ్యవహారాలశాఖ ఉత్తర్వులు జారీచేసింది.

¤ ఫిట్ ఇండియా పాఠశాల వారోత్సవాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ తొలిస్థానంలో నిలిచినట్లు కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వశాఖ ప్రకటించింది. దేశవ్యాప్తంగా 26,845 పాఠశాలల్లో ఈ వారోత్సవాలు నిర్వహించగా అందులో 13,839 ఆంధ్రప్రదేశ్‌లోనివే.

¤ కేంద్రపాలిత ప్రాంతాలైన దాద్రానగర్ హవేలీ, దమణ్ దీవులను విలీనం చేస్తూ కేంద్రం చేసిన చట్టం 2020 జనవరి 26 నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విలీనంతో కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య 9 నుంచి 8కి తగ్గుతుంది.

¤ ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై) మూడో దశను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ దిల్లీలో ప్రారంభించారు. గ్రామీణ ఆవాసప్రాంతాల నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఉన్నత పాఠశాలలు, ఆసుపత్రులను కలుపుతూ 1.25 లక్షల కిలోమీటర్ల పొడవైన రహదారులు నిర్మించాలన్నది ఈ పథకం లక్ష్యం. దీనికోసం మొత్తం రూ.80,250 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇందులో కేంద్రం రూ.53,800 కోట్లు సమకూర్చుతుంది. మిగిలింది రాష్ట్రాలు మ్యాచింగ్ గ్రాంట్‌గా సమకూర్చాలి. పథకం కాలపరిమితి 2019-20 నుంచి 2024-25 వరకు ఉంటుంది.

¤ దేశవ్యాప్తంగా ఉద్రిక్తతలకు దారి తీసిన పౌరసత్వ సవరణ చట్టం అమలును నిలిపివేసేలా స్టే విధించడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు దాని చెల్లుబాటును పరిశీలించేందుకు మాత్రం అంగీకారం తెలిపింది. ఈ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బోబ్డే నేతృత్వంలో, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. జనవరి రెండో వారంలోగా స్పందన తెలపాల్సిందిగా కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. దీనిపై తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి 22కు వాయిదా వేసింది.

¤ దేశవ్యాప్తంగా ప్రతి గ్రామానికి 2022 కల్లా నాణ్యమైన బ్రాడ్ బ్యాండ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఉద్దేశించిన 'జాతీయ బ్రాడ్ బ్యాండ్ మిషన్'ను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ దిల్లీలో ప్రారంభించారు. భారత్‌లో డిజిటల్ వ్యవస్థను వృద్ధి చేసేందుకు వీలుగా సమాచార వ్యవస్థ మౌలిక వసతులను త్వరితగతిన అభివృద్ధి చేయడం దీని లక్ష్యాల్లో ఒకటి.

మిషన్ లక్ష్యాలు:

» దేశవ్యాప్తంగా 30 లక్షల కిలోమీటర్ల పొడవున ఆప్టికల్ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు.

» ప్రస్తుతం ప్రతి వెయ్యిమంది జనాభాకు 0.42గా ఉన్న టవర్ల సాంద్రతను 2024 కల్లా ఒకటికి పెంచడం.

» దేశవ్యాప్తంగా ఆప్టికల్ ఫైబర్, టవర్ నెట్‌వర్క్‌ను గుర్తిస్తూ డిజిటల్ ఫైబర్ మ్యాప్‌ను రూపొందించడం.

» భాగస్వామ్య సంస్థల ద్వారా రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టడం.

¤ నిర్భయ కేసులో మరణ శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలంటూ అక్షయ్ కుమార్ సింగ్ దాఖలు చేసుకున్న పిటిషన్ విచారణ నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ ఎస్.ఎ.బోబ్డే తప్పుకున్నారు. జస్టిస్ ఆర్.భానుమతి నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై విచారణ చేపడుతుందని ప్రకటించారు. గతంలో తన సమీప బంధువు 'నిర్భయ' తల్లి తరఫున వాదనలు వినిపించారని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

¤ కశ్మీర్‌లో తీవ్రవాద ప్రభావిత కుటుంబాలు తయారు చేసిన 'ఖాదీ రుమాల్' విక్రయాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దిల్లీలో ప్రారంభించారు. ఈ కుటుంబాలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కేవీఐసీ)ని ఏర్పాటు చేశారు.

¤ దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో శిరస్త్రాణం (హెల్మెట్) వినియోగం చాలా తక్కువగా ఉన్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడైంది. దిల్లీలో 92 శాతం, కర్ణాటకలో 90%, తమిళనాడులో 70% మంది ద్విచక్రవాహనదారులు హెల్మెట్ వాడుతుండగా ఆంధ్రప్రదేశ్‌లో 41 శాతం మాత్రమే ఉపయోగిస్తున్నారు. దేశవ్యాప్తంగా హెల్మెట్ లేకుండా వాహనం నడిపి ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 2017లో 25,975. ఇది 2018లో 43,614కు చేరింది.

» ఏపీలో 2017లో 1586 మంది హెల్మెట్ వాడకపోవడం వల్ల మరణిస్తే 2018లో ఈ సంఖ్య 2385కి చేరింది. ఏపీలో ద్విచక్రవాహనాల కారణంగానే 35% రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

¤ యువతలో సగం కంటే తక్కువ మందిలోనే ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు ఉన్నాయని భారత్ నైపుణ్య నివేదిక-2020 వెల్లడించింది. ముఖ్యంగా ఇంజినీరింగ్, ఎంబీఏ, ఫార్మసీ లాంటి ఉపాధి కల్పన కోర్సులు చదువుతున్న వంద మందిలో దాదాపు

సగం (46.12) మంది మాత్రమే ఉద్యోగాలు చేసే ప్రతిభ కలిగి ఉన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఎంబీఏలో నైపుణ్యాలు గణనీయంగా పెరగగా, ఇంజినీరింగ్‌లో మాత్రం బాగా తగ్గాయి. ఏఐసీటీఈ, భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), వీబాక్స్ సంస్థ 2019 జులై నుంచి నవంబరు వరకు దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహించి ఈ నివేదిక రూపొందించాయి. 3,500 విద్యా సంస్థలకు చెందిన 3 లక్షల మంది విద్యార్థులు, 9 రంగాలకు చెందిన 150 మంది కార్పొరేట్ అధికారులు సర్వేలో పాల్గొన్నారు.

¤ 2002లో గుజరాత్‌లోని గోద్రా అల్లర్లపై దర్యాప్తు జరిపిన నానావతి కమిషన్ మోదీ నేతృత్వంలోని అప్పటి గుజరాత్ ప్రభుత్వానికి క్లీన్‌చిట్ ఇచ్చింది. ప్రస్తుతం ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ 2014 వరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆయన పాలనా కాలంలో గోద్రా అల్లర్లు చోటుచేసుకున్నాయి. ఆ హింసాత్మక ఘటనలకు అల్లరి మూకలను నియంత్రించడంలో పోలీసులు విఫలం కావడమే కారణమని నానావతి కమిషన్ నివేదిక పేర్కొంది. వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ అల్లర్లను మంత్రులు ప్రేరేపించారనేందుకు ఎలాంటి ఆధారాలూ లేవని నివేదిక స్పష్టంచేసింది. మొత్తం 1500 పేజీలతో తొమ్మిది సంచికలుగా నివేదికను రూపొందించారు. గుజరాత్‌లోని పలు ప్రదేశాల్లో పోలీసుల నిస్సహాయతకు కారణం తగిన సంఖ్యలో పోలీసులు లేకపోవడం, వారి వద్ద ఆయుధాలు కొరవడటమేనని కమిషన్ పేర్కొంది.

» 2002లో మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గోద్రాలో సబర్మతి రైలులోని రెండు బోగీలకు కొందరు దుండగులు నిప్పంటించారు. ఈ ఘటనలో 59 మంది కరసేవకులు సజీవ దహనమయ్యారు. ఆ తర్వాత గుజరాత్‌లో చెలరేగిన అల్లర్లలో దాదాపు 1000 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ అల్లర్లపై అప్పటి మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.టి.నానావతి, గుజరాత్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కె.జి.షాల ఆధ్వర్యంలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. తొలుత కమిషన్ నివేదికలో ప్రథమ భాగాన్ని సమర్పించగా, దాన్ని 2009 సెప్టెంబరు 25న అసెంబ్లీ ముందుంచారు. తుది నివేదికను 2014 నవంబరు 18న ఇవ్వగా గుజరాత్ హోం శాఖ సహాయ మంత్రి ప్రదీప్ సిన్హ్ జడేజా తాజాగా దాన్ని శాసనసభలో ప్రవేశపెట్టారు.

¤ పౌరసత్వ సవరణ బిల్లు-2019ని రాజ్యసభ ఆమోదించింది. ఓటింగ్ సమయంలో సభలో 224 మంది సభ్యులు ఉండగా, బిల్లుకు అనుకూలంగా 125 మంది, వ్యతిరేకంగా 99 మంది ఓటు వేశారు. ఇప్పటికే ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది.

¤ మౌలిక సదుపాయాల పెట్టుబడుల ట్రస్ట్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ - ఇన్విట్) నెలకొల్పేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ)కు అధికారం ఇస్తూ కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. చిన్నతరహా పొదుపుదార్ల నుంచి మ్యూచువల్ ఫండ్ తరహాలో నిధులు సేకరించడం, దాన్ని వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులుగా పెట్టడం ఈ ట్రస్ట్ లక్ష్యం. కాలపరిమితి

ముగిసిన తర్వాత నగదు రూపంలో తిరిగి సొమ్మును చెల్లిస్తుంది. సెబీ ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా కేంద్ర రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ చేసిన ఈ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం రహదారుల నిర్మాణానికి పెట్టుబడిదారులు తగిన ఆసక్తి చూపని కారణంగా, వారికి దీర్ఘకాలిక రుణాలు (దాదాపు 20-30 ఏళ్లు) ఇవ్వాలన్న ఉద్దేశంతో ఇన్విట్ ఏర్పాటు నిర్ణయం తీసుకున్నారు. 'భారత్‌మాల పరియోజన' కింద రూ.5.35 లక్షల కోట్ల వ్యయంతో 24,800 కి.మీ. మేర రహదారులు నిర్మించాలని కేంద్రం ప్రతిపాదించింది. దీనికయ్యే నిధుల సమీకరణకు 'ఇన్విట్' కృషి చేయనుంది. భారత ట్రస్టు చట్టం-1882; సెబీ నిబంధనలు-2014 కింద 'ఇన్విట్'ని ఏర్పాటు చేయనున్నారు.

¤ విమాన చట్టం-1934కు సవరణలు చేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ రకాల ఉల్లంఘనలకు గతంలో రూ.10 లక్షల గరిష్ఠ జరిమానా ఉండగా, దాన్ని రూ.కోటికి పెంచింది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ రూపొందించిన ప్రమాణాలకు అనుగుణంగా మరికొన్ని సవరణలు చేయనుంది.

¤ కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయాల ఏర్పాటు, సామాజిక భద్రత స్మృతి-2019, వ్యక్తిగత సమాచార (డేటా) రక్షణ బిల్లులను మంత్రులు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

¤ ఆంధ్రప్రదేశ్‌లో 18,841, తెలంగాణలో 10,998 గ్రామాలను బహిరంగ విసర్జన రహిత గ్రామాలు (ఓడీఎఫ్)గా ప్రకటించినట్లు కేంద్ర మంత్రి తోమర్ లోక్‌సభలో ప్రకటించారు. ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు బదులిచ్చారు.

¤ పౌరసత్వ సవరణ బిల్లు (క్యాబ్)ను లోక్‌సభ ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 311 ఓట్లు, వ్యతిరేకంగా 80 ఓట్లు నమోదయ్యాయి. పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్‌లలో మతపరమైన వేధింపులు ఎదుర్కొనే ముస్లిమేతరులు భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకుంటే ఆమోదించడానికి వీలు కల్పించే ఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ మూడు పొరుగు దేశాల నుంచి శరణార్థులుగా వచ్చి, మన దేశంలో అయిదేళ్లుగా నివాసం ఉంటున్న వారికి పౌరసత్వం కల్పిస్తారు.

ముఖ్యాంశాలు:

» గతంలో 11 ఏళ్లపాటు భారత్‌లో నివసించి ఉండాలనే నిబంధన ఉండేది. అయిదేళ్లకు కుదించారు.

» 2014 డిసెంబరు 31న గానీ, ఆ తర్వాత గానీ భారత్‌లోకి ప్రవేశించినవారికి, ఉంటున్నవారికి ఈ బిల్లు వర్తిస్తుంది. ఇలా పౌరసత్వం పొందినవారికి ఆధార్, రేషన్ కార్డులు ఇస్తారు.

¤ లోక్‌సభ, వివిధ రాష్ట్రాల అసెంబ్లీల్లో ఎస్సీ, ఎస్టీ కోటాను మరో పదేళ్లపాటు పొడిగిస్తూ కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఆంగ్లో-ఇండియన్ వర్గానికి మాత్రం ఈ పొడిగింపు ఇవ్వలేదు.

¤ కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రవేశపెట్టిన ఆయుధాల (సవరణ) బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. దీని ప్రకారం చట్టవిరుద్ధంగా ఆయుధాలు తయారు చేసినా, అమ్మినా, మరమ్మతు చేసినా, కలిగి ఉన్నా బతికిఉన్నంత కాలం జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుంది. ఇలాంటి నేరాల్లో కనీస శిక్షగా యావజ్జీవ ఖైదు (14 ఏళ్లు) విధిస్తారు. వేడుకల సమయంలో గాల్లోకి జరిపే కాల్పుల్లో నిర్లక్ష్యం వహించినా, ప్రాణ హాని జరిగినా రెండేళ్ల వరకు జైలు శిక్ష, రూ.లక్ష దాకా జరిమానా లేదా రెండూ విధిస్తారు. వ్యక్తిగత భద్రత కోసం పౌరులు తమ వద్ద ఉంచుకోవడానికి అనుమతించే ఆయుధాల సంఖ్యను (ఇప్పటి వరకు 3) ఇకపై రెండుకు పరిమితం చేయనున్నారు. ఈ బిల్లును నవంబరు 29న సభలో ప్రవేశపెట్టారు.

¤ దేశంలోని మొత్తం 31 సైనిక స్కూళ్లలో ఇకపై బాలికలకు కూడా ప్రవేశం కల్పించాలని నిర్ణయించినట్లు రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ రాజ్యసభలో వెల్లడించారు.2018-19 ఏడాదిలో ప్రయోగాత్మకంగా మిజోరంలోని చింగ్‌చాప్ సైనిక పాఠశాలలో బాలికలకు ప్రవేశం కల్పించినట్లు ఆయన తెలిపారు.

¤ సముద్ర దొంగతనాల్లో ప్రమేయమున్నవారికి మరణశిక్ష లేదా జీవిత ఖైదు సహా కఠిన శిక్షలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

¤ నౌకల రీసైక్లింగ్ ప్రక్రియను నియంత్రించేందుకు ఉద్దేశించిన బిల్లుకు రాజ్యసభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. దీన్ని లోక్‌సభ అంతకుముందే ఆమోదించింది.

¤ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన 'ప్రాజెక్టు నేత్ర'కు రూ.33.3 కోట్లను ఇవ్వాలని కేంద్రం చేసిన ప్రతిపాదనను లోక్‌సభ ఆమోదించింది. రోదసి శకలాలు, ఇతర ప్రమాదాల నుంచి ఉపగ్రహాలను రక్షించుకోవడానికి ఇస్రో ఈ ప్రాజెక్టును ప్రారంభించింది.

» 60 ఏళ్లుగా అనేక దేశాలు చేపట్టిన అంతరిక్ష ప్రయోగాలతో భూ కక్ష్యలో ఉపగ్రహ, రాకెట్ శకలాలు పెద్దసంఖ్యలో పేరుకుపోయాయి. గంటకు కొన్ని వేలకిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే ఈ వ్యర్థాల వల్ల కక్ష్యలోని క్రియాశీల ఉపగ్రహాలు, ఇతర రోదసి ఆస్తులకు ముప్పు వాటిల్లవచ్చు. ఈ నేపథ్యంలోనే ఉపగ్రహాల రక్షణకు 'నేత్ర' (నెట్‌వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్స్, ట్రాకింగ్ అండ్ ఎనాలిసిస్)ను ఇస్రో సెప్టెంబరులో చేపట్టింది.

» 'నేత్ర'లో పరస్పరం అనుసంధానమైన రాడార్లు, టెలిస్కోపులు, డేటా ప్రాసెసింగ్ కేంద్రాలు, నియంత్రణ కేంద్రం ఉంటాయి. ఇది 10 సెంటీమీటర్లకు మించిన శకలాలను గమనిస్తుంది. శత్రు దేశ క్షిపణి దాడిని కూడా గుర్తించగలదు.

¤ జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ (నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ - నల్సా) కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆదేశాల మేరకు కేంద్ర న్యాయశాఖ జస్టిస్ రమణ నియామకంపై నవంబరు 27న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. సమాజంలోని నిరుపేదలు, అట్టడుగు వర్గాల ప్రజలకు అవసరమైన న్యాయసాయం అందించడానికి వీలుగా 1987లో ఈ సంస్థను ఏర్పాటు చేశారు.

¤ ఆంధ్రప్రదేశ్ పోలీసు విభాగం చేపట్టిన 'సైబర్‌మిత్ర' కార్యక్రమం కేంద్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలోని డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎక్సలెన్స్ అవార్డు-2019 గెలుచుకుంది. దిల్లీలో జరిగిన కార్యక్రమంలో  ఈ అవార్డును ప్రదానం చేశారు. మహిళలు, విద్యార్థినులను సైబర్ నేరాల నుంచి రక్షించేందుకు ఏపీ పోలీసు విభాగం సైబర్‌మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది.

¤ పౌరసత్వ చట్ట సవరణ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో మొత్తం ఆరు బిల్లులను ఆమోదించారు. మతపరమైన దాడులు, హింస కారణంగా పొరుగు దేశాలైన అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల నుంచి వేరే మార్గాల్లో భారత్‌కు వచ్చిన హిందు, సిక్కు, జైన్, బౌద్ధ, పార్శీ, క్రైస్తవులకు భారతీయ పౌరసత్వం కల్పించడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం అమల్లో ఉన్న పౌరసత్వ చట్టం-1955లోని నిబంధనలను సవరించే లక్ష్యంతో దీన్ని ప్రతిపాదించారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఎవరైనా ఇలా వస్తే వారిని చట్టవ్యతిరేక కాందిశీకులుగా ముద్రవేస్తారు. ఎలాంటి పత్రాలు లేకుండా భారత్‌కు వచ్చి నిర్ధారిత సమయానికి మించి ఇక్కడే తలదాచుకున్న వారందర్నీ అక్రమ వలసదార్లు (ఇల్లీగల్ ఇమిగ్రెంట్)గానే గుర్తించేవారు. ఇప్పుడు అలాంటి వారందరికీ భారతీయ పౌరసత్వం ఇస్తారు. దీనికి ఉద్దేశించిన చట్టసవరణ బిల్లును లోక్‌సభ 2016లోనే ఆమోదించింది. రాజ్యసభలో అది ఆమోదం పొందడానికి ముందే 16వ లోక్‌సభ రద్దవడంతో ఆ బిల్లు మురిగిపోయింది.

¤ ఇంటర్నెట్ కంపెనీలు ఖాతాదార్ల సమాచారాన్ని దుర్వినియోగం చేస్తే భారీ శిక్షలు విధించడానికి ఉద్దేశించిన బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వ్యక్తిగత సమాచార పరిరక్షణ (పర్సనల్ డేటా ప్రొటెక్షన్) బిల్లు పేరుతో దీన్ని రూపొందించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే సమాచార పరిరక్షణకు బాధ్యుడైన 'ఎగ్జిక్యూటివ్'కు మూడేళ్ల వరకు జైలు శిక్ష ఉంటుంది. ఆ కంపెనీకి రూ.15 కోట్లుగానీ, అంతర్జాతీయ టర్నోవర్‌లో నాలుగు శాతం మేరగానీ జరిమానాగా విధిస్తారు. ఇంటర్నెట్ కంపెనీలు అన్నీ ముఖ్యమైన సమాచారాన్ని దేశంలోనే భద్రపరచవలసి ఉంటుంది.

¤ వృద్ధుల సంక్షేమానికి ఉద్దేశించిన సవరణ బిల్లును కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 12 ఏళ్ల కిందట యూపీఏ-1 ప్రభుత్వ హయాంలో చేసిన 'తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం'లో తాజాగా అనేక మార్పులను ప్రతిపాదించింది. గతంలో

పోషణ నిమిత్తం కుటుంబ సభ్యులు రూ.10 వేలు ఇవ్వాలనే నిబంధన ఉండగా, ఆ పరిమితిని పూర్తిగా ఎత్తివేయనున్నారు. పోషణ నిమిత్తం దరఖాస్తు సమర్పించే విధానంలోనూ మార్పులు చేశారు. 80 ఏళ్ల పైబడ్డ వృద్ధుల దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలన్న నిబంధన తీసుకువచ్చారు. వృద్ధాశ్రమాలు, హోం కేర్ సర్వీసు ఏజెన్సీలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా, కనీస ప్రమాణాలు పాటించేలా బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. ప్రతి ఠాణాలో వృద్ధుల కోసం నోడల్ పోలీసు అధికారిని నియమించడం, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా పోలీసు యూనిట్‌ను నెలకొల్పడం, హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయడం వంటివి ఇందులో ఉన్నాయి.

¤ ఎలక్ట్రానిక్ సిగరెట్ నిషేధ చట్టం 2019 పేరుతో దేశంలో ఈ సిగరెట్లను పూర్తి స్థాయిలో నిషేధిస్తూ చేసిన బిల్లును రాజ్యసభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. దీన్ని లోక్‌సభ గతంలోనే ఆమోదించింది. ఈ మేరకు సెప్టెంబరులో ఆర్డినెన్స్ విడుదలైంది. రాష్ట్రపతి ఆమోదం లభించిన తర్వాత ఈ చట్టం అమల్లోకి రానుంది. దీని ప్రకారం ఈ సిగరెట్ల క్రయ విక్రయాలు, వినియోగం, వాటిని కలిగి ఉండటం నేరం.

¤ అయోధ్య భూ వివాదంపై ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. 2.77 ఎకరాల వివాదాస్పద భూమిని 'రామ్ లల్లాకు' ఇవ్వాలని, సున్నీ వక్ఫ్ బోర్డుకు మసీదు నిర్మాణం కోసం అయోధ్యలో వేరేచోట 5 ఎకరాల భూమిని కేటాయించాలని నవంబరు 9న అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు ఇచ్చింది. ఈ కేసులో ఎం.సిద్ధిఖ్ అనే కక్షిదారుకు చట్టబద్ధ వారసుడు, 'జామియత్ ఉలేమా ఎ హింద్' అధ్యక్షుడు మౌలానా సయ్యద్ అషద్ రష్దీ పునఃసమీక్ష పిటిషన్ వేశారు. 14 అంశాలపై ఆయన సమీక్ష కోరారు.

# 3.రాష్ట్రీయం

రాష్ట్రీయం (తెలంగాణ)

¤ తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సోమేశ్‌కుమార్ నియమితులయ్యారు. బిహార్‌కు చెందిన ఈయన 1989వ బ్యాచ్ ఐఏఎస్ అధికారి.

¤ నీతి ఆయోగ్ విడుదల చేసిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచిక - 2019-20లో అన్ని విభాగాల్లో కలిపి తెలంగాణ దేశంలో అయిదోస్థానంలో నిలిచింది. జాతీయ సగటు 60 పాయింట్లు కాగా తెలంగాణ 67 పాయింట్లు సాధించింది.

» ఆర్థిక వృద్ధిలో, అసమానతల తగ్గింపులో తెలంగాణ ప్రథమస్థానంలో ఉంది.

» చౌక, శుద్ధ ఇంధనంలో మూడోస్థానంలోనూ సుస్థిర నగరాల్లో అయిదోస్థానంలోనూ నిలిచింది.

» మంచి ఆరోగ్యం, శ్రేయస్సులో పదోస్థానంలో, నాణ్యమైన విద్యలో 11వ స్థానంలో ఉంది.

» పరిశ్రమలు, నూతన ఆవిష్కరణల్లో 11వ స్థానం, పేదరిక నిర్మూలనలో 13వ స్థానం, స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రతలో 13వ స్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం ఆహార భద్రతలో మాత్రం 18వ స్థానంలో ఉంది.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ - ఎస్‌డీజీ) సాధనలో తెలంగాణ, తమిళనాడుతోపాటు ఆంధ్రప్రదేశ్ మూడోస్థానంలో నిలిచింది. కేరళ ప్రథమ స్థానంలో, హిమాచల్‌ప్రదేశ్ రెండోస్థానంలో ఉన్నాయి. నీతి ఆయోగ్ ఎస్‌డీజీ భారత సూచికలు - 2019 పేరుతో ఈ నివేదికను విడుదల చేసింది.

» 2030 నాటికి సాధించాల్సిన ప్రగతి పేరిట ఐక్యరాజ్యసమితి ఈ లక్ష్యాలను రూపొందించింది. మన దేశం గల అయిదేళ్లుగా వీటిని సాధించడానికి కృషి చేస్తోంది.

» శుద్ధజలం, పారిశుద్ధ్యం అంశాల్లో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ 2018తో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో 2019లో నేరాలు 6 శాతం తగ్గాయి. సైబర్ నేరాలు, మోసాలు మాత్రం అధికమయ్యాయి. విశాఖపట్నం గ్రామీణం, రాజమహేంద్రవరం అర్బన్, చిత్తూరు జిల్లాల పరిధిలో గతేడాది కంటే నేరాల సంఖ్య పెరిగింది. విజయనగరం, కడప, నెల్లూరు జిల్లాల్లో తగ్గాయి. 2019లో జరిగిన నేరాలకు సంబంధించిన వార్షిక నేర నివేదికను డీజీపీ గౌతమ్ సవాంగ్ విడుదల చేశారు. దీని ప్రకారం 2018లో మొత్తం 1,19,541 నేరాలు జరిగితే 2019లో 1,12,697 (వీటిలో 5,080

నేరాలు ఎన్నికలకు సంబంధించిన కేసులవి) నేరాలు నమోదయ్యాయి. 2018తో పోల్చితే ఈ ఏడాది రాష్ట్రంలో దోపిడీలు 18%, ఇళ్లల్లో చోరీలు 13% పెరిగాయి. బాలలపై లైంగిక వేధింపుల కేసులు (పోక్సో) పశ్చిమగోదావరి జిల్లాలో ఎక్కువగా నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా నేరాలు 10 శాతం పెరిగాయి. మానవ అక్రమ రవాణా కేసులూ 10 శాతం మేర ఎక్కువయ్యాయి. 2018లో జరిగిన సైబర్ నేరాలు 1414 కాగా 2019లో ఆ సంఖ్య 2165కు చేరింది.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ ఆంధ్రప్రదేశ్‌లో అమ్మఒడి పథకం లబ్ధిదారుల తుది జాబితా సిద్ధమైంది. మొత్తం 41,46,844 మంది విద్యార్థుల తల్లులను అమ్మఒడి పథకానికి అర్హులుగా గుర్తించారు. 2020 జనవరి 9న వీరి బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయాన్ని జమ చేయనున్నారు. రాష్ట్రంలో 1 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థుల సంఖ్య 81.7 లక్షలు.

రాష్ట్రీయం (తెలంగాణ)

¤ నిర్మల్ జిల్లా బాసరలోని నల్ల హనుమాన్ ఆలయంలో కల్యాణి చాళుక్యుల కాలం నాటి జైన శాసనాన్ని గుర్తించారు. నల్లరాతిపై తెలుగు, కన్నడ భాషల మిశ్రమ లిపిలో ఉన్న ఈ శాసనం గతంలో బాసరలో లభ్యమైన లఘు శాసనాల్లోని లిపిని పోలి ఉంది.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ రాజధాని సహా రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై జీఎన్‌రావు కమిటీ ఇచ్చిన నివేదికపై, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) త్వరలో ఇవ్వనున్న నివేదికపై అధ్యయనం చేసేందుకు మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, నిపుణులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని నియమించాలని ఏపీ మంత్రివర్గం తాజాగా నిర్ణయించింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం ఈ మేరకు

¤ ప్రపంచ తెలుగు రచయితల నాలుగో మహాసభలు విజయవాడలో ప్రారంభమయ్యాయి. మూడురోజులపాటు జరుగుతాయి.

¤ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) కింద కేంద్రం తాజాగా 3.70 లక్షల ఇళ్లను రాష్ట్రానికి మంజూరు చేసిందని గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీరంగనాథరాజు తెలిపారు. ఇందులో 1.28 లక్షల గృహాలు పురపాలక సంఘాలకు, 2.41 లక్షల గృహాలు పట్టణాభివృద్ధి సంస్థలకు మంజూరుచేసినట్లు వివరించారు. వీటి నిర్మాణానికి రూ.10,545 కోట్లు ఖర్చవుతుంది. ఇందులో కేంద్రవాటా రూ.5,553 కోట్లు. రాష్ట్రం వాటా రూ.2,495 కోట్లు. గత ఆరునెలల్లో రాష్ట్రానికి 7.53 లక్షల ఇళ్లను కేంద్రం మంజూరుచేసింది.

రాష్ట్రీయం (తెలంగాణ)

¤ సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) కింద రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.452.62 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటా (రూ.301.75 కోట్లు) కలిపి మొత్తం రూ.754.36 కోట్లు పాఠశాల విద్యాశాఖకు విడుదల చేయాల్సి ఉంది.

రాష్ట్రీయం (తెలంగాణ)

¤ రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కమిషనర్ వి.నాగిరెడ్డి పురపాలక ఎన్నికల షెడ్యూలును ప్రకటించారు. రాష్ట్రంలో 120 పురపాలక సంఘాలు, 10 నగరపాలక సంస్థలకు జనవరి 22న ఎన్నికలు జరగనున్నాయి. పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల పాలకవర్గాల గడువు 2019 జులై 2న ముగిసింది. నాటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది.

» రాష్ట్రంలోని మొత్తం పురపాలక సంఘాలు: 128

» ఎన్నికలు జరిగేవి: 120 (2727 వార్డులు)

» మొత్తం కార్పొరేషన్లు: 13

» ఎన్నికలు జరిగేవి: 10 (385 డివిజన్లు)

ఎన్నికలు జరగని పురపాలికలు: జహీరాబాద్: కోర్టు కేసులు, వార్డులు పునర్విభజన ప్రక్రియ పూర్తి కాలేదు.

» అచ్చంపేట, సిద్దిపేట: పాలకవర్గాలకు గడువు ఉంది

» శంషాబాద్, నకిరేకల్, జడ్చర్ల: గ్రామ పంచాయతీల పాలకవర్గాలకు గడువు ఉంది.

» హైదరాబాద్, వరంగల్, ఖమ్మం నగరపాలక సంస్థలు: గడువు ఉంది.

» పాల్వంచ, మణుగూరు, మందమర్రి: షెడ్యూల్ ప్రాంతాల్లోని పురపాలికలు

» 1995 నుంచి మందమర్రి పురపాలికకు, 2001 నుంచి పాల్వంచ సంఘానికి, 2006 నుంచి మణుగూరు పురపాలికకు ఎన్నికలు జరగలేదు.

¤ 33వ జాతీయ పుస్తక ప్రదర్శనను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ హైదరాబాద్‌లోని తెలంగాణ కళాభారతి మైదానం (ఎన్టీఆర్ స్టేడియం)లో ప్రారంభించారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ కమిటీ ఈ ప్రదర్శనను నిర్వహిస్తోంది.

¤ తెలంగాణ తొలి లోకాయుక్తగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చింతపట్టి వెంకటరాములు, ఉపలోకాయుక్తగా విశ్రాంత జిల్లా జడ్జి వొలిమినేని నిరంజన్‌రావుతో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించారు.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

★ కడప జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లి -పెద్దదండ్లూరు గ్రామాల మధ్యలో రూ.15 వేల కోట్ల పెట్టుబడి అంచనాతో నిరించనున్న సమీకృత ఉక్కు కర్మాగారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. దువ్వూరు మండలం నేలటూరు వద్ద కుందునదిపై జోలదరాశి ప్రాజెక్టు నిర్మాణానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ రాష్ట్రంలో ఉచిత పంటల బీమాను అమలు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ సాధారణ బీమా సంస్థకు సంబంధించిన విధివిధానాలను తాజాగా విడుదల చేసింది. పంటల బీమా, పరిహారం చెల్లింపు అంశాలను ఈ సంస్థే నిర్వహిస్తుంది. పంటల బీమాకు సంబంధించి రైతులు ఏ ఏజెన్సీకి ప్రీమియం చెల్లించనవసరం లేదు. పంట నష్టపోయినప్పుడు సంబంధిత రైతుల బ్యాంకు (ఆధార్ అనుసంధానిత) ఖాతాల్లోకి రాష్ట్ర ప్రభుత్వమే పరిహారం జమ చేస్తుంది. రూ.101 కోట్లతో ఆంధ్రప్రదేశ్ సాధారణ బీమా సంస్థను ఏర్పాటు చేయనున్నారు.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా ధర్మవరంలో వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని ప్రారంభించారు. 81,783 చేనేత కుటుంబాలకు 196 కోట్ల ఆర్థిక సాయం అందిస్తామని సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు. మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.24 వేల చొప్పున అయిదేళ్లలో రూ.1.2 లక్షలు చెల్లించడం ఈ పథకం ఉద్దేశం.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ విశ్రాంత ఐఏఎస్ అధికారి జీఎన్‌రావు ఆధ్వర్యంలోని నిపుణుల కమిటీ ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్‌కు తుది నివేదిక సమర్పించింది. లెజిస్లేటివ్ (శాసన) రాజధాని అమరావతిలో, ఎగ్జిక్యూటివ్ (కార్యనిర్వాహక) రాజధాని విశాఖపట్నంలో, జ్యుడీషియల్ (న్యాయ) రాజధాని కర్నూలులో ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలోని 13 జిల్లాలను నాలుగు ప్రాంతాలుగా విభజించి, ప్రాంతీయ కమిషనరేట్లు ఏర్పాటుచేసి అక్కడినుంచి పాలన సాగించాలని సూచించింది.

కమిటీ సూచించిన కమిషనరేట్లు:

» ఉత్తర కోస్తా: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం

» మధ్య కోస్తా: తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా

» దక్షిణ కోస్తా: గుంటూరు, ప్రకాశం, నెల్లూరు

» రాయలసీమ: కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు

రాష్ట్రీయం (తెలంగాణ)

¤ అత్యాచార కేసులు, పోక్సో చట్టం పరిధిలోని కేసులను వేగంగా పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 36 ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

¤ 2020లో న్యూదిల్లీలోని రాజ్‌పథ్‌లో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో తెలంగాణ శకటాన్ని ప్రదర్శించనున్నారు. దీని కోసం రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా బతుకమ్మ, మేడారం సమ్మక్క సారక్క గద్దెలు, వేయిస్తంభాల గుడి ప్రతిమ, గిరిజనుల నృత్యాలతో పొందుపరిచిన శకటాన్ని రూపొందించారు. తెలంగాణ ఏర్పాటయ్యాక 2015లో బోనాల ఉత్సవ శకటాన్ని గణతంత్ర వేడుకల్లో ప్రదర్శించారు. అయిదు సంవత్సరాల తర్వాత ఇప్పుడు అవకాశం లభించింది.

రాష్ట్రీయం (తెలంగాణ)

¤ యునిసెఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్‌డీ)లో వాష్ (నీళ్లు, పరిశుభ్రత, పారిశుద్ధ్యం) సదస్సులో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొని, ప్రసంగించారు.

¤ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వన్యప్రాణి మండలి బోర్డును ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరించే ఈ బోర్డుకు అటవీశాఖ మంత్రి వైస్ ఛైర్మన్‌గా ఉంటారు. దీని పదవీకాలం మూడేళ్లు. ముగ్గురు ఎమ్మెల్యేలతోపాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పర్యావరణవేత్తలు, వివిధ శాఖల అధికారులతో కలిపి 28 మందిని ఈ కమిటీలో సభ్యులుగా నియమించారు.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ నెల్లూరులోని సుళ్లూరుపేట కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం 2020 జనవరి 3, 4, 5 తేదీల్లో పక్షుల పండుగ (ఫ్లెమింగో ఫెస్టివల్)ను నిర్వహించనుంది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సీఎం జగన్ విజయవాడలో ఆవిష్కరించారు.

రాష్ట్రీయం (తెలంగాణ)

¤ తెలంగాణ రాష్ట్రానికి జీఎస్టీ పరిహారం కింద కేంద్రం రూ.1036 కోట్లు విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకూ కలిపి రూ.35,298 కోట్లు విడుదల చేశారు.

¤ రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 2,98,64,689గా నమోదైంది. తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి రజత్‌కుమార్ ఈ మేరకు ముసాయిదా జాబితాను విడుదల చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరించారు. ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకారం ఇతరుల కేటగిరీలో 1566 మంది ఓటర్లున్నారు.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ ఆంధ్రప్రదేశ్‌లో 14.9 శాతం మందికే ఇంటి ఆవరణలో తాగునీటి సౌకర్యం ఉందని 76వ జాతీయ నమూనా సర్వే పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో 9.9 శాతం మందికి, పట్టణ ప్రాంతాల్లో 24.8 శాతం మందికి తాగునీటి సదుపాయం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో 29.8 శాతం మంది తాగునీటి కోసం డబ్బా నీళ్లపైనే ఆధారపడుతున్నారు.

» రాష్ట్రంలో ఇప్పటికీ 1.5 శాతం మంది ప్రజలు తాగునీటి అవసరాల కోసం 1.5 కి.మీ. కన్నా ఎక్కువ దూరం వెళ్లాల్సిన పరిస్థితి.

» భూగర్భ జలాలనే తాగునీటి కోసం వాడుతున్నారు తప్పితే వాననీటిని సంరక్షించి, వాడేవారు లేరు.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పేర్కొన్న అంశాల అమలుకు రెవెన్యూ లోటు భర్తీ, మిగిలిన నిధులతో సహా ఇప్పటివరకు రూ.33,923.01 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ రాజ్యసభలో వెల్లడించారు. బుందేల్‌ఖండ్, కేబీకే ప్యాకేజీలను పరిశీలించిన తర్వాతే నీతి ఆయోగ్ ఆంధ్రప్రదేశ్‌లోని ఏడు వెనుకబడిన జిల్లాలకు రూ.2,100కోట్ల ఆర్థిక సాయం అందించాలని సిఫారసు చేసిందని తెలిపారు. సభ్యుల లిఖితపూర్వక ప్రశ్నలకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు.

¤ మహిళలు, చిన్నారులపై అత్యాచారం లాంటి నేరాలకు పాల్పడిన వారికి ఉరిశిక్ష విధించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ దిశ యాక్ట్' పేరుతో రాష్ట్రంలో ఒక కొత్త చట్టం తీసుకురానుంది. ఈ తరహా కేసుల్లో 21 రోజుల్లోనే తీర్పు చెప్పేలా నిబంధనలు పొందుపర్చనున్నారు. ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా (సవరణ) చట్టంతో పాటు (దీన్నే ఏపీ దిశ యాక్ట్‌గా వ్యవహరించనున్నారు), మహిళలు, పిల్లలపై తీవ్రమైన నేరాల విచారణకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు చట్టాలను కొత్తగా తీసుకురావాలని ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది.

» కొత్త చట్టాల ప్రకారం.. నేరం జరిగిన వారం రోజుల్లోనే దర్యాప్తు, 14 రోజుల్లో విచారణ పూర్తి చేస్తారు.

» నేరాన్ని నిర్ధారించే ఆధారాలున్నప్పుడు (కన్‌క్లూజివ్ ఎవిడెన్స్) 21 రోజుల్లోనే తీర్పు చెబుతారు. ప్రస్తుతం ఇలాంటి నేరాలకు విచారణ గడువు నాలుగు నెలలుగా ఉంది. దాన్ని 21 రోజులకు కుదించనున్నారు. మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాలో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తారు. అత్యాచారం, సామూహిక అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు, సామాజిక మాధ్యమాల ద్వారా మహిళల్ని వేధించడం, వారిని కించపరిచేలా పోస్ట్‌లు పెట్టడం, చిన్నారులపై లైంగిక దాడులు వంటి నేరాల్ని ఈ కోర్టుల్లో విచారిస్తారు.

» సామాజిక మాధ్యమాల్లో మహిళల్ని కించపరిచేలా, వారి గౌరవానికి భంగం కలిగించేలా పోస్టులు పెడితే ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 354 (ఇ) కింద శిక్షలు విధించేలా బిల్లులో నిబంధనలు పొందుపరచనున్నారు. మొదటిసారి తప్పు చేస్తే రెండేళ్లు, రెండోసారి తప్పు చేస్తే నాలుగేళ్ల జైలు శిక్ష విధిస్తారు.

» పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడితే ఐపీసీ 354 (ఎఫ్) సెక్షన్ కింద 10 నుంచి 14 సంవత్సరాలు జైలు శిక్ష నుంచి, జీవిత ఖైదు వరకు విధించేలా నిబంధన పొందుపరుస్తున్నారు. ఇప్పటి వరకు అలాంటి నేరాలకు పోక్సో చట్టం కింద మూడు నుంచి అయిదేళ్ల వరకూ జైలు శిక్ష విధిస్తున్నారు. కొత్త చట్టంలో ఈ శిక్షను పెంచుతున్నారు.

రాష్ట్రీయం (తెలంగాణ)

¤ ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం భూభాగంలో 55.58% భూమి సాగుకు యోగ్యంగా ఉన్నట్లు కేంద్రమంత్రి నరేంద్రసింగ్ తోమర్ లోక్‌సభలో వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాల్లోకెల్లా సాగుయోగ్యమైన భూమి ఆంధ్రప్రదేశ్‌లోనే తక్కువగా ఉందని ఆయన తెలిపారు. కర్ణాటకలో 66.88%, కేరళలో 58.32%, తమిళనాడులో 62.37%, పుదుచ్చేరిలో 60.87% సాగుకు యోగ్యమైన భూమి ఉన్నట్లు చెప్పారు.

రాష్ట్రీయం (తెలంగాణ)

¤ 2017-18లో తెలంగాణ అప్పులు రూ.1,60,296 కోట్లకు చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సెప్టెంబరు నివేదిక వెల్లడించింది. 2016-17లో ఇవి రూ.81,821 కోట్లు. ఈ మొత్తం 2018-19లో స్వల్పంగా తగ్గి రూ.1,44,591 కోట్లు అయ్యింది. 2019-20లో మళ్లీ పెరిగి, ఇప్పటికే రూ.168,725 కోట్లకు చేరింది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి అనురాగ్ ఠాకూర్ లోక్‌సభలో ఈ వివరాలను వెల్లడించారు.

రాష్ట్రీయం (తెలంగాణ)

¤ తెలంగాణ రాష్ట్రంలో న్యాయవిచారణలో భాగంగా ఎఫ్ఐఆర్ నమోదు నుంచి న్యాయస్థానంలో తీర్పు వెలువడే వరకు జరిగే ప్రక్రియలన్నీ ఇక నుంచి ఆన్‌లైన్‌లోనే జరగనున్నాయి. 'ఇంటర్ అపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసీజేఎస్)గా పిలిచే ఈ ప్రక్రియను హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్ ప్రారంభించారు. దేశంలోనే తొలిసారిగా కొంతకాలం క్రితం వరంగల్ పోలీస్ యూనిట్‌లో ప్రయోగాత్మకంగా ఈ ప్రక్రియను ప్రారంభించారు. ఇది కాగితరహిత విధానమే కాకుండా వేగం, పారదర్శకతతో కూడినది. విలువైన మానవవనరుల ఆదాకు దోహదం చేసేది కావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పుడీ ప్రక్రియను రాష్ట్రవ్యాప్తం చేశారు. పోలీస్‌స్టేషన్లు, న్యాయస్థానాలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు, జైళ్లను అంతర్జాలం ద్వారా అనుసంధానం చేశారు.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిఘా విభాగం అధిపతిగా 2000 బ్యాచ్‌కి చెందిన ఐపీఎస్ అధికారి మనీష్‌కుమార్ సిన్హాను నియమించింది. ఆయన ఐజీ హోదా అధికారి. ప్రస్తుతం నిఘా విభాగం అదనపు డీజీగా కుమార్ విశ్వజిత్ పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ 'డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా' పేరిట శస్త్రచికిత్స అనంతరం రోగులకు రోజుకు రూ.225 చొప్పున గరిష్ఠంగా నెలకు రూ. 5 వేల వరకు అందించే పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరులో ప్రారంభించారు.

రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ మహిళలపై నేరాలను నియంత్రించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 'మహిళా మిత్ర'కు శ్రీకారం చుట్టింది. స్వచ్ఛంద సేవాసంస్థలు, బోధన రంగంలో అనుభవమున్నవారు, మహిళలు, బాలల సమస్యలపై అవగాహన ఉన్నవారితో ప్రతీ పోలీసుస్టేషన్ పరిధిలోని గ్రామాలు, వార్డుల్లో మహిళా మిత్ర కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. పోలీసుస్టేషన్ స్థాయిలో కానిస్టేబుళ్లు, జిల్లా స్థాయిలో డీఎస్పీ స్థాయి అధికారిణి, రాష్ట్ర స్థాయిలో మహిళా రక్షణ అదనపు ఎస్పీ వీరిని సమన్వయపరుస్తారు. డీజీపీ గౌతమ్‌సవాంగ్ ఆలోచనల నుంచి ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. విజయవాడలో ప్రయోగాత్మకంగా అమలైన దీన్ని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనిట్లలో అమలు చేయనున్నారు.

¤ ఏపీ రాష్ట్ర న్యాయాధికారుల తొలి సదస్సును ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి వచ్చిన సుమారు 530 మంది న్యాయాధికారులు పాల్గొన్నారు.హైకోర్టు సీజే జస్టిస్ జేకే మహేశ్వరి సదస్సును ప్రారంభించారు.

# 4.ఆర్థిక రంగం

¤ 2026 నాటికి భారత్ జర్మనీని వెనక్కి నెట్టి, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని బ్రిటన్‌కు చెందిన సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ బిజినెస్ రీసెర్చ్ (సీఈబీఆర్) అంచనా వేసింది. 2034కి జపాన్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని తెలిపింది. 2019లో బ్రిటన్, ఫ్రాన్స్‌లను వెనక్కి నెట్టి భారత్ అయిదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది.

¤ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 'ఈ-బిక్రయ్' పోర్టల్‌ను న్యూదిల్లీలో ప్రారంభించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు స్వాధీనం చేసుకున్న ఆస్తుల విక్రయానికి వీలుగా ఈ ఏకీకృత పోర్టల్‌ను రూపొందించారు.

¤ విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు జీవన కాల గరిష్ఠానికి చేరాయి. డిసెంబరు 20తో ముగిసిన వారానికి 456 మిలియన్ డాలర్లు (సుమారు రూ.3,200 కోట్లు) పెరిగి, 454.95 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.32.3 లక్షల కోట్లు) చేరాయని ఆర్‌బీఐ వెల్లడించింది.

¤ టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా సైరస్ మిస్త్రీని తిరిగి నియమించాల్సిందేనని నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) స్పష్టం చేసింది. ప్రస్తుతం అధిపతిగా ఉన్న ఎన్ చంద్రశేఖరన్ నియామకం చట్టబద్ధం కాదని చెప్పింది. టాటా సన్స్‌ను పబ్లిక్ సంస్థ నుంచి ప్రైవేట్ కంపెనీగా మారుస్తూ కింది కోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా ఎన్‌సీఎల్ఏటీ పక్కన పెట్టింది.

¤ జీఎస్‌టీ మండలి 38వ సమావేశం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో దిల్లీలో జరిగింది. పన్ను చెల్లింపుదారుల నుంచి వస్తున్న ఫిర్యాదుల పరిష్కారానికి వీలుగా జోనల్, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే లాటరీలపై 28% పన్ను వసూలు చేయాలని తీర్మానించారు.

» హెచ్ఎస్ 3923/6305 కిందికి వచ్చే చేతితో అల్లిన, అల్లని బ్యాగులు, పాలిథిలిన్ సాక్సులు, ప్యాకేజీ గూడ్స్ అన్నింటిపై జీఎస్‌టీ రేటును 18 శాతానికి పెంచారు. ఇది జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది.

¤ ఫార్చ్యూన్ ఇండియా 500 జాబితాలో భారత్‌లో అతి పెద్ద దేశీయ కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్) నిలిచింది. గత ఆర్థిక సంవత్సరంలో (2018-19) రూ.5.81 లక్షల కోట్ల ఆదాయంతో దేశంలోనే అతి పెద్ద సంస్థగా అవతరించింది. పదేళ్లపాటు అగ్రస్థానంలో ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) రెండోస్థానానికి పడిపోయింది. ప్రభుత్వ రంగానికి చెందిన ఓఎన్‌జీసీ, ఎస్‌బీఐ, బీపీసీఎల్‌లు గత ఏడాదితో పోలిస్తే ఎలాంటి మార్పు లేకుండా వరుసగా 3, 4, 6 స్థానాల్లో నిలిచాయి.

¤ ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధిరేటు 5.1 శాతానికి పరిమితమవుతుందని తాజాగా అంచనా వేసింది. తొలుత 7 శాతం వృద్ధిరేటు లభిస్తుందని అంచనా వేసిన బ్యాంక్, గత సెప్టెంబరులో 6.5 శాతానికి తగ్గించింది. ఉద్యోగ నియామకాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఒత్తిడి, సాగు బాగా లేకపోవడం, రుణలభ్యత తక్కువగా ఉండటం లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, వృద్ధిరేటు అంచనాను తాజాగా 5.1 శాతానికి కుదించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు 6.5 శాతానికి చేరుతుందనేది ఏడీబీ అంచనా. 2020లో భారత వృద్ధిరేటు 7.2 శాతం ఉంటుందని బ్యాంక్ గతంలో అంచనా వేసింది.

¤ భారత స్థిరాస్తి రంగంలో అత్యంత ధనవంతులుగా మాక్రోటెక్ డెవలపర్స్ అధినేత మంగళ్ ప్రభాత్ లోధా, కుటుంబం (గతంలో లోధా డెవలపర్స్) అవతరించారు. వీరి సంపద రూ.31,960 కోట్లు. లోధా ప్రస్తుతం భాజపా ముంబయి శాఖకు అధిపతిగా వ్యవహరిస్తున్నారు. డీఎల్‌ఎఫ్‌కు చెందిన రాజీవ్ సింగ్; బెంగళూరుకు చెందిన ఎంబసీ ప్రోపర్టీస్ గ్రూప్ వ్యవస్థాపకుడు జితేంద్ర వీర్వాని వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. భారత్‌లోని అత్యంత ధనవంతులైన ఔత్సాహిక స్థిరాస్తి వ్యాపారులతో కూడిన ఈ జాబితాను 'గ్రోహే హురున్ ఇండియా రియల్ ఎస్టేట్ రిచ్ లిస్ట్ 2019' పేరుతో హురున్ రిపోర్ట్, గ్రోహే ఇండియా విడుదల చేసింది.

» 100 మంది అగ్రగామి స్థిరాస్తి వ్యాపారుల మొత్తం సంపద రూ.2,77,080 కోట్లుగా (39.5 బి. డాలర్లు) ఉంది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే 17 శాతం మేర పెరిగింది. సగటున వీరి సంపద 16% లేదా రూ.2,743 కోట్ల మేర వృద్ధి చెందింది.

» ఎనిమిది మంది మహిళలు కొత్తగా జాబితాలోకి వచ్చారు. గోద్రేజ్ ప్రోపర్టీస్‌కు చెందిన స్మిత వి. క్రిష్ణ ఈ లిస్ట్‌లో అత్యంత ధనవంతురాలిగా నిలిచారు. మొత్తం మీద 14వ స్థానంలో నిలిచిన ఈమె సంపద రూ.3,560 కోట్లుగా నమోదైంది.

» జాబితాలో అత్యంత పిన్న వయస్కులుగా మై హోమ్ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన జూపల్లి రాము రావు, జూపల్లి శ్యామ్ రావు (33) నిలిచారు. వీరి సంపద రూ.740 కోట్లు.

¤ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. గవర్నర్ శక్తికాంత దాస్ ఆధ్వర్యంలోని ఆరుగురు సభ్యుల పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకుంది. రెపో రేటును 5.15%, రివర్స్ రెపో రేటును 4.9% వద్ద కొనసాగించింది.

ముఖ్యాంశాలు:

» జీడీపీ వృద్ధి రేటు అంచనా 6.1 శాతం నుంచి 5 శాతానికి తగ్గింపు

» ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో (అక్టోబరు-మార్చి) రిటైల్ ద్రవ్యోల్బణ అంచనాలు 5.1-4.7 శాతానికి పెంపు.

» డిసెంబరు 3 నాటికి విదేశీ మారక నిల్వలు 451.7 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మార్చి 2019 చివరతో పోలిస్తే ఇవి 38.8 బిలియన్ డాలర్లు అధికం.

» తదుపరి పరపతి విధాన సమీక్షా సమావేశం 2020 ఫిబ్రవరి 4-6 తేదీల్లో జరుగుతుంది.

¤ ఎన్‌కే సింగ్ నేతృత్వంలోని 15వ ఆర్థిక సంఘం తన మధ్యంతర నివేదికను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అందజేసింది. ఇది 2020-21 సంవత్సరం కోసం రూపొందించింది. 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు 2020 మార్చి 31తో ముగియనున్నాయి. కొత్త ఆర్థిక సంఘం నివేదిక ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది.

¤ జీఎస్‌టీ వసూళ్లు 3 నెలల తర్వాత నవంబరులో రూ.1.03 లక్షల కోట్లకు చేరాయి. ఈ ఏడాది అక్టోబరులో జీఎస్‌టీ వసూళ్లు రూ.95,380 కోట్లుగా నమోదయ్యాయి.

# 5.నియామకాలు

¤ దేశ తొలి త్రిదళాధిపతిగా (సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్ నియమితులయ్యారు. మూడేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. 2016 డిసెంబరు 31న దేశసైన్యాధిపతిగా నియమితులైన రావత్ మూడేళ్లపాటు ఆ బాధ్యతలు నిర్వర్తించారు.

» 1999లో కార్గిల్ యుద్ధానంతరం దేశ రక్షణ విధానాల్లో లోపాలపై ఏర్పాటైన అత్యున్నత స్థాయి కమిటీ సూచనల మేరకు సీడీఎస్ పదవిని సృష్టించారు. త్రివిధ దళాలకు సంబంధించిన అన్ని అంశాలపై రక్షణ మంత్రికి ఏకైక సలహాదారుగా సీడీఎస్ వ్యవహరిస్తారు. కొత్తగా ఏర్పాటైన సైబర్, అంతరిక్ష విభాగాలు సీడీఎస్ ఆధ్వర్యంలోనే పని చేస్తాయి. అణ్వస్త్ర ఆదేశిక ప్రాధికార సంస్థ (ఎన్‌సీఏ)కు కూడా ఈయనే సైనిక సలహాదారుగా ఉంటారు. రక్షణ కొనుగోళ్ల కమిటీలో సభ్యుడిగా వ్యవహరిస్తారు.

¤ అసోచామ్ కొత్త అధ్యక్షుడిగా హీరానందానీ గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) నిరంజన్ హీరానందానీ నియమితులయ్యారు. బాలక్రిష్ణన్ గోయెంకా (వెల్‌స్పన్ గ్రూపు ఛైర్మన్) స్థానంలో ఈ నియామకం జరిగింది.

¤ భారత విదేశీ వ్యవహారాలశాఖ నూతన కార్యదర్శిగా హర్ష్ వర్ధన్ శ్రింగ్లా నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం అమెరికాలో భారత రాయబారిగా ఉన్నారు. విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శిగా ఆయన నియామకానికి కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదముద్ర వేసింది. 1984 ఐఎఫ్‌ఎస్ అధికారుల బ్యాచ్‌కు చెందిన శ్రింగ్లా జనవరి 29న బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్న విజయ్ కేశవ్ గోఖలే రెండేళ్ల పదవీకాలం జనవరి 28తో ముగియనుంది.

¤ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చింతపట్టి వెంకటరాములు తెలంగాణ లోకాయుక్తగా నియమితులయ్యారు. ఉపలోకాయుక్తగా విశ్రాంత జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయశాఖ మాజీ కార్యదర్శి వొలిమినేని నిరంజన్‌రావు, మానవహక్కుల కమిషన్ ఛైర్మన్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గుండా చంద్రయ్య నియమితులయ్యారు.

¤ జాతీయ పోలీసు అకాడమీ డైరెక్టర్‌గా అతుల్ కార్వల్ నియమితులయ్యారు. ఈయన గుజరాత్ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం సీఆర్‌పీఎఫ్ అదనపు డైరెక్టర్ జనరల్‌గా ఉన్నారు. ఇంతవరకు పోలీసు అకాడమీ డైరెక్టర్‌గా ఉన్న అభయ్ ఒడిశా డీజీపీగా వెళ్లడంతో ఆ స్థానంలో అతుల్ నియమితులయ్యారు. 2021 డిసెంబరు 5 లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

¤ భారత తదుపరి సైన్యాధ్యక్షుడిగా లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణే నియమితులు కానున్నారు. ప్రస్తుతం ఆయన సైనిక ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. ప్రస్తుత సైన్యాధిపతి జనరల్ బిపిన్ రావత్ డిసెంబరు 31న పదవీ విరమణ పొందనున్నారు. నరవాణే ప్రతిష్ఠాత్మక నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ మిలటరీ అకాడమీల్లో శిక్షణ అనంతరం 1980 జూన్‌లో సైన్యంలో

చేరారు. జమ్మూ-కశ్మీర్‌లో ఉగ్రవాదంపై పోరు జరిపిన రాష్ట్రీయ రైఫిల్స్ బెటాలియన్‌కు నాయకత్వం వహించారు. మయన్మార్‌లోని భారత రాయబార కార్యాలయంలో మూడేళ్ల పాటు 'డిఫెన్స్ అటాచీ' పదవిలో కొనసాగారు.

¤ మాజీ ఐఏఎస్ అధికారి గిరీశ్ చంద్ర చతుర్వేది నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ) కొత్త ఛైర్మన్‌గా నియమితులయ్యారు. జనవరిలో ఎన్ఎస్ఈ ఛైర్మన్ అశోక్ చావ్లా రాజీనామా అనంతరం ఈ పదవి ఖాళీగా ఉంది.

SmartPrep.in

# 6.అవార్డులు

¤ జాతీయ లఘుచిత్ర పోటీలకు దేశవ్యాప్తంగా 352 చిత్రాలు పోటీపడగా సిరిసిల్లకు చెందిన రచయిత పెద్దింటి అశోక్‌కుమార్ కథ, మాటలు అందించిన 'ఊటబాయి' పురస్కారానికి ఎంపికైంది. మధ్యప్రదేశ్‌లోని సింధి పట్టణంలో డిసెంబరు 20, 21, 22న వింధ్యా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించారు. 20 నిమిషాల నిడివితో నిర్మించిన ఊటబాయి (స్ప్రింగ్‌వెల్ పేరుతో ఇంగ్లిష్‌లోకి అనువదించారు) జాతీయ అవార్డుకు ఎంపికైంది. వేణు పొలసాని దీనికి దర్శకత్వం వహించారు.

¤ 2019 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు టీమిండియా మాజీ కెప్టెన్ కృష్ణమాచారి శ్రీకాంత్, మహిళల మాజీ సారథి అంజుమ్ చోప్రాలను బీసీసీఐ ఎంపిక చేసింది. 2020 జనవరి 12న ముంబయిలో జరిగే వేడుకల్లో అవార్డులను ప్రదానం చేయనున్నారు.

¤ ప్రజాకవి, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న ప్రతిష్ఠాత్మక కబీర్ సమ్మాన్ పురస్కారానికి ఎంపికయ్యారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం కళాకారులు, సాహితీవేత్తలకు ఏటా ఈ పురస్కారాన్ని ప్రకటిస్తుంది. వెంకన్న 1963లో మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించారు. ఈ పురస్కారం కింద రూ.3 లక్షల నగదు, ప్రశంసా పత్రాన్ని అందిస్తారు.

¤ ప్రముఖ సాహితీవేత్త బండి నారాయణస్వామి రచించిన 'శప్తభూమి' నవలకు 2019వ సంవత్సరానికి కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. రాయలసీమ వెనుకబాటుతనం, రైతుల అగచాట్లు, రాష్ట్ర విభజన ఉద్యమం నేపథ్యంలో సాగిన ఈ రచన 2017లో తానా నవలల పోటీలో ఉత్తమ బహుమతి సాధించింది. నారాయణస్వామి రచనల్లో పెద్దకథ, రంకె, వీరగల్లు ప్రాచుర్యం పొందాయి. ఆయన గద్దలాడతాండాయి, మీరాజ్యం మీరేలండి, రెండు కలల దేశం, నిసర్గం తదితర నవలలు రచించారు. రాయలసీమ సమాజం, సాహిత్యం అనే విమర్శ గ్రంథం రాశారు. అనంతపురంలోని పాతూరులో 1952 జూన్ 3న జన్మించిన స్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేశారు.

» కన్నడ రచయిత్రి, పాత్రికేయురాలు డాక్టర్ విజయ రచించిన కృతి 'కుది ఎసరు'కు కేంద్ర సాహిత్య పురస్కారం లభించింది. ఇది ఆమె ఆత్మకథ? విజయ అనేక కన్నడ మాస, వారపత్రికలకు సంపాదకులుగా వ్యవహరించారు. నాటకం, విమర్శ రంగాల్లోనూ ప్రతిభను చాటారు.

» నవలల విభాగంలో తెలుగు రచయిత బండి నారాయణస్వామితో పాటూ జోయ్‌శ్రీ గోస్వామి మహంత (అస్సామీ), ఎల్.బిర్‌మంగల్ సింగ్ (మణిపురి), ఛో ధర్మన్ (తమిళం) అవార్డు విజేతల్లో ఉన్నారు.

» రాజకీయ నాయకుడు, రచయిత శశిథరూర్‌కు 2019 సంవత్సరానికి కాల్పనిక సాహిత్య విభాగంలో సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. ఆయన ఆంగ్లంలో రాసిన 'యాన్ ఎరా ఆఫ్ డార్క్‌నెస్' ఈ అవార్డుకు ఎంపికైంది. 2020 ఫిబ్రవరి 25న అవార్డులను ప్రదానం చేయనున్నారు. విజేతలకు రూ.లక్ష నగదుతో పాటు తామ్రపత్రం బహుకరిస్తారు.

» కవితల విభాగంలో ప్రముఖ రచయిత నంద్‌కిశోర్ ఆచార్య (హిందీ), పెన్న మధుసూధన్ (సంస్కృతం), అనురాధా పాటిల్ (మరాఠీ), వి మధుసూదనన్ నాయర్ (మలయాళం) సహా ఏడుగురు ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.

¤ చిన్నకథల విభాగంలో- తరుణ్‌కాంతి మిశ్రా (ఒడియా), కృపాల్ కజక్ (పంజాబీ), అబ్దుల్ అహ్మద్ హాజిని (కశ్మీరీ) సహా ఆరుగురు పురస్కారానికి ఎంపికయ్యారు.

¤ స్వీయ జీవిత చరిత్ర విభాగంలో విజయ (కన్నడ), జీవితచరిత్రల కేటగిరీలో షఫే కిద్వాయ్ (ఉర్దూ)లకు అవార్డులు లభించాయి.

¤ వ్యాస సంకలనాల్లో చిన్మయ్‌గుహ (బెంగాలీ), ఓంశర్మ జంద్రియారీ (డోగ్రీ), రతిలాల్ బోరిసాగర్ (గుజరాతీ) అవార్డులకు ఎంపికయ్యారు.

# ౭.వార్తల్లో వ్యక్తులు

¤ జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణే (౫౯) దేశ ౨౮వ సైన్యాధిపతిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత చీఫ్ జనరల్ బిపిన్ రావత్‌ను కొత్తగా ఏర్పాటైన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌కు అధిపతిగా కేంద్రం నియమించింది. దీంతో ఆర్మీ వైస్ చీఫ్‌గా ఉన్న నరవాణే ఆయన స్థానంలో నియమితులయ్యారు. ఈయన మహారాష్ట్రలోని పుణెకు చెందినవారు.

¤ పర్వతారోహకురాలు మాలావత్ పూర్ణ ఆరేళ్ల వ్యవధిలో ఆరు ఖండాల్లోని ఎత్తయిన పర్వతాలను అధిరోహించిన ఘనత సొంతం చేసుకుంది. డిసెంబరు ౨౬న అంటార్కిటికా ఖండంలో 16,0౫0 అడుగుల ఎత్తులో ఉన్న విన్సన్ మసిఫ్ పర్వతాన్ని అధిరోహించింది.

¤ ఐక్యరాజ్యసమితి ఈ దశాబ్దానికి అత్యంత ప్రఖ్యాత టీనేజర్‌గా పాక్ యువతి మలాలా యూసఫ్‌జాయ్ పేరును ప్రకటించింది. ౨010 నుంచి ౨013 వరకు మూడేళ్లలో ప్రపంచవ్యాప్త పరిణామాలను పరిగణనలోకి తీసుకుని 'డికేడ్ ఇన్ రివ్యూ' పేరుతో ఐరాస ఒక నివేదికను ఇటీవల విడుదల చేసింది. దీనిలో ౨010లో భయంకర విధ్వంసాన్ని సృష్టించిన హైతీ భూకంపం, ౨011లో మొదలై ఇప్పటివరకు కొనసాగుతున్న సిరియా అంతర్యుద్ధం, బాలికల విద్య కోసం ౨01౨లో మలాలా కృషి లాంటి సంఘటనలను ప్రధానాంశాలుగా ప్రకటించింది. ౨014లో నోబెల్ బహుమతిని పొందిన మలాలా, ఆ గౌరవాన్ని పొందిన అతి పిన్న వయస్కురాలిగా చరిత్ర సృష్టించింది.

¤ నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) డిప్యూటీ ఎండీగా చింతల గోవిందరాజులు ఎంపికయ్యారు. నాబార్డులో చైర్మన్ తర్వాత ఇదే అతిపెద్ద పదవి. ప్రస్తుతం ఆయన నాబార్డులోనే చీఫ్ జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. గోవిందరాజులు స్వగ్రామం గుంటూరు జిల్లా పొన్నూరు సమీపంలోని బ్రాహ్మణ కోడూరు.

¤ ఫిక్కీ (ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) అధ్యక్షురాలిగా అపోలో హాస్పిటల్స్ జాయింట్ ఎండీ సంగీతారెడ్డి ఎంపికయ్యారు. సందీప్ సోమానీ (హెచ్ఎస్ఐఎల్ సీఎండీ) స్థానంలో బాధ్యతలు చేపట్టిన సంగీత ఏడాది పాటు ఈ పదవిలో ఉంటారు.

¤ భారత అమెరికన్ మోనిషా ఘోష్ అమెరికా ప్రభుత్వంలో శక్తిమంతమైన ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ (ఎఫ్‌సీసీ)కు ముఖ్య సాంకేతిక అధికారి (సీటీవో)గా నియమితులయ్యారు. ఈ పదవికి ఎంపికైన తొలి మహిళ ఈమే. ప్రస్తుత సీటీవో ఎరిక్ బర్గర్ స్థానంలో ౨0౨0 జనవరి 13న ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు. మోనిషా ఐఐటీ ఖరగ్‌పూర్ విద్యార్థి. ఎఫ్‌సీసీ రేడియో, టీవీ, వైర్, ఉపగ్రహం, కేబుల్ ద్వారా సాగే అంతర్‌రాష్ట్ర, అంతర్జాతీయ కమ్యూనికేషన్లను నియంత్రిస్తుంది. ఇది కాంగ్రెస్ పర్యవేక్షణలో నడిచే స్వతంత్ర సంస్థ. అమెరికా కమ్యూనికేషన్లకు సంబంధించిన చట్టాలు, నిబంధనలను అమలు చేసే బాధ్యత ఈ సంస్థదే.

ఎఫ్‌సీసీ ఛైర్మన్‌గా భారత అమెరికన్ అజిత్ పాయ్ వ్యవహరిస్తున్నారు. సాంకేతిక, ఇంజినీరింగ్ అంశాలపై ఛైర్మన్‌కు సీటీవో సలహాలిస్తారు.

¤ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిష్ఠాత్మకమైన జాతీయ సైన్స్ ఫౌండేషన్ (ఎన్ఎస్ఎఫ్) డైరెక్టర్ పదవికి భారతీయ అమెరికన్ కంప్యూటర్ శాస్త్రవేత్త సేతురామన్ పంచనాథన్‌ను ఎంపిక చేశారు.

» ఎన్ఎస్ఎఫ్ అనేది అమెరికా ప్రభుత్వ సంస్థ. వైద్య రంగంతో సంబంధంలేని సైన్స్, ఇంజినీరింగ్ విభాగాల్లో ప్రాథమిక పరిశోధన, విద్యకు ఊతమిస్తుంది. ప్రస్తుతం ఎన్ఎస్ఎఫ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఫ్రాన్స్ కార్డోవా పదవీకాలం వచ్చే ఏడాది ముగియనుంది. 1984లో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందిన సేతురామన్ మద్రాస్ ఐఐటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో పీజీ చేశారు. ప్రస్తుతం ఆరిజోనా స్టేట్ విశ్వవిద్యాలయంలో ముఖ్య పరిశోధనాధికారిగా పనిచేస్తున్నారు.

¤ గుజరాత్‌లోని భాన్వాడ్ తాలూకాలో పుట్టి పెరిగిన హసీనా బెన్‌కు 1999లో వివాహమైంది. తర్వాత పాకిస్థాన్‌కు వెళ్లి అక్కడ పౌరసత్వం పొందింది. భర్త మరణించడంతో భారత్‌కు తిరిగి రావాలని నిర్ణయించుకున్న ఆమె రెండేళ్ల కిందట భారత పౌరసత్వం కోరుతూ దరఖాస్తు చేసుకుంది. డిసెంబరు 18న కేంద్రం హసీనాకు పౌరసత్వం మంజూరు చేసింది.

¤ ఫోర్బ్స్ ఇండియా భారత్‌లో 2019 సంవత్సరానికి అత్యధిక ఆర్జన ఉన్న 100 మంది సెలెబ్రిటీల జాబితాను విడుదల చేసింది. భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లి ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. విరాట్ ఆర్జన 252.72 కోట్లు. బాలీవుడ్ నటులు అక్షయ్ కుమార్, సల్మాన్ ఖాన్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు.

¤ రియాన్ కజీ అనే 8 ఏళ్ల బాలుడు 2019లో యూట్యూబ్ ద్వారా 2.6 కోట్ల డాలర్లు సంపాదించాడని ఫోర్బ్స్ వెల్లడించింది. ఇతడి అసలు పేరు రియాన్ గువాన్. 2015లో అతడికి మూడేళ్ల వయసున్నప్పుడు తల్లిదండ్రులు 'రియన్ వరల్డ్' అనే పేరుతో యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించారు. దీనికి 2.29 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.

¤ పౌరసత్వ సవరణ చట్టం, జాతీయ పౌర జాబితాలకు నిరసనగా పద్మశ్రీ పురస్కారాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేస్తున్నట్లు ప్రముఖ ఉర్దూ రచయిత, హాస్యవేత్త ముజ్తాబా హుస్సేన్ ప్రకటించారు. ఈ హైదరాబాద్ రచయిత ఉర్దూ సాహిత్యంలో చేసిన కృషికి గుర్తింపుగా 2007లో భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదును ప్రదానం చేసింది.

¤ జమైకాకు చెందిన టోనీ యాన్‌సింగ్ ప్రపంచ సుందరి - 2019గా ఎంపికైంది. లండన్‌లో జరిగిన పోటీల్లో మొదటి రన్నరప్‌గా ఫ్రాన్స్‌కు చెందిన ఒఫెలే మెజినో, రెండో రన్నరప్‌గా మన దేశానికి చెందిన సుమన్‌రావు (రాజస్థాన్) నిలిచారు. 120 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

¤ భారత సంతతికి చెందిన ఆమి బెరా అమెరికా చట్టసభల్లో ఒకటైన కాంగ్రెస్‌కు చెందిన ఆసియా, ది పసిఫిక్ అండ్ నాన్ ప్రొలిఫరేషన్ సబ్‌కమిటీకి ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ కమిటీ భారత్ సహా ఆసియా, పసిఫిక్ ప్రాంతాల్లోని దేశాలతో అమెరికా తరపున రాజకీయ, రక్షణ మొదలైన సంబంధాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తుంది. డెమొక్రటిక్ పార్టీకి చెందిన ఆమి బెరా కాలిఫోర్నియా నుంచి నాలుగు దఫాలుగా అమెరికన్ కాంగ్రెస్‌కు ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు.

¤ టైమ్ మ్యాగజీన్ 'పర్సన్ ఆఫ్ ది ఇయర్ -2019'గా ప్రముఖ వాతావరణ ఉద్యమ కార్యకర్త గ్రెటా థన్‌బర్గ్ (16) పేరును ప్రకటించింది. స్వీడన్‌కు చెందిన ఈ బాలిక ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో చోటుచేసుకుంటున్న పెనుమార్పులపై ప్రపంచ దేశాల విధాన రూపకర్తలు నూతన విధానాలు రూపొందించాల్సిందిగా గ్లోబల్ యూత్ మూమెంట్ పేరుతో పోరాడుతోంది. 1927 నుంచి ప్రతి సంవత్సరం టైమ్స్ 'పర్సన్ ఆఫ్ ది ఇయర్' అవార్డులను ప్రకటిస్తోంది. టైమ్ మ్యాగజీన్ గ్రెటా చిత్రానికి 'ది పవర్ ఆఫ్ యూత్' అని క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పటిదాకా ఈ పురస్కారానికి ఎంపికైన అత్యంత పిన్నవయస్కురాలు గ్రెటా థెన్‌బర్గ్.

¤ ప్రముఖ భారతీయ అమెరికన్ ఆర్థికవేత్త అభిజిత్ బెనర్జీకి అర్థశాస్త్రంలో నోబెల్ పురస్కారాన్ని స్వీడన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆ దేశ రాజు కారల్ గుస్టాఫ్ ప్రదానం చేశారు. నార్వే రాజధాని ఓస్లోలో జరిగిన కార్యక్రమంలో ఇథియోపియా ప్రధానమంత్రి అబియ్ అహ్మద్ నోబెల్ శాంతి బహుమతిని స్వీకరించారు. ఎరిట్రియాతో సరిహద్దు ఘర్షణలను నివారించేందుకు చేసిన కృషికి ఆయనకు ఈ పురస్కారం లభించింది.

¤ ఫిన్లాండ్‌కు చెందిన సనా మారిన్ (34) ప్రపంచంలోనే అత్యంత పిన్నవయస్కురాలైన ప్రధానిగా గుర్తింపు పొందనున్నారు. ఫిన్లాండ్ ప్రధాని అన్‌టి రిన్నే పదవి నుంచి తప్పుకోవడంతో నిర్వహించిన ఓటింగ్‌లో సమీప ప్రత్యర్థి అన్‌టీలిండ్‌మన్‌పై ఆమె విజయం సాధించారు. సనా మారిన్ అయిదుపార్టీల సంకీర్ణ సర్కారుకు సారథ్యం వహించనున్నారు. ఫిన్లాండ్ దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించనున్న మూడో మహిళ సనా. సోషల్ డెమొక్రాటిక్ పార్టీకి చెందిన ఆమె ప్రస్తుతం ఫిన్లాండ్ రవాణా, కమ్యూనికేషన్ల మంత్రిగా ఉన్నారు.

¤ దక్షిణాఫ్రికాకు చెందిన జోజిబిని టుంజీ (26) ఈ ఏడాది విశ్వసుందరిగా నిలిచింది. అమెరికాలోని జార్జియా రాజధాని అట్లాంటాలో జరిగిన తుది పోటీల్లో ఆమెను విజేతగా ప్రకటించారు. 90 మంది పాల్గొన్న ఈ పోటీలో మిస్ యూనివర్స్ మెక్సికో

సోఫియా ఆరాగన్, మిస్ యూనివర్స్ ప్యూర్టోరికా మాడిసన్ అండెర్సన్ రన్నరప్‌లుగా నిలిచారు. టుంజీ స్వస్థలం దక్షిణాఫ్రికాలోని సోలో.

SmartPrep.in

# 8.వార్తల్లో ప్రదేశాలు

¤ తమిళనాడులోని నాగపట్నంలో ఉన్న చారిత్రక జీగెన్‌బాల్గ్ హౌస్‌లో 300 సంవత్సరాల తర్వాత మళ్లీ క్రిస్మస్ ప్రార్థనలు నిర్వహించారు. జర్మనీకి చెందిన బార్తోలోమియస్ జీగెన్‌బాల్గ్ నాగపట్నం జిల్లా తగరంబాడి పట్టణంలో మిషనరీ సంస్థను స్థాపించి, తమిళ భాషాభివృద్ధికి కృషి చేశారు.

¤ భారతీయ రైల్వే కల్కా-శిమ్లా వారసత్వ మార్గంలో ఏడు అద్దాల బోగీలతో కూడిన విస్టాడోమ్ రైలును ప్రారంభించింది. ఈ మార్గంలో నడిచే హిమదర్శన్ రైలుకు గతంలో ఒక్కటే విస్టాడోమ్ బోగీ ఉండేది. ప్రపంచంలోని అతికొద్ది వారసత్వ రైలు మార్గాల్లో కల్కా-శిమ్లా ఒకటి.

¤ ప్రపంచంలోకెల్లా అత్యంత పురాతన శిలాజ అడవి గిల్బావోలో కాకుండా అక్కడికి 40 కిలోమీటర్ల దూరంలోని కైరోలో (న్యూయార్క్) ఉందని శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించారు. గిల్బావోలో ఉన్నదానితో పోలిస్తే కైరోలోని అడవి దాదాపు 20-30 లక్షల ఏళ్లు పురాతనమైనదని వారు తెలిపారు. న్యూయార్క్ స్టేట్ మ్యూజియం, బింగ్‌హామ్‌టన్ విశ్వవిద్యాలయం పరిశోధకులు బ్రిటన్‌లోని కార్డిఫ్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల సహకారంతో కైరోలో 3 వేల చదరపు మీటర్ల మేర విస్తరించిన శిలాజ అడవిని గుర్తించారు. హడ్సన్ లోయలో క్యాట్‌స్కిల్ పర్వతపాద ప్రాంతంలోని ఇసుకరాతి గనిలో దాని జాడ కనిపించింది. ఇక్కడి చెట్లను 38.6 కోట్ల ఏళ్ల క్రితం నాటివిగా శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

¤ ప్రపంచ పటంలో బొగాన్‌విల్ అనే కొత్త దేశం ఏర్పడనుంది. దక్షిణ పసిఫిక్ సముద్రంలోని పపువా న్యూగినియా నుంచి బొగాన్‌విల్ ద్వీప ప్రాంతానికి స్వాతంత్ర్య సాధన దిశగా జరిగిన రెఫరెండంలో స్వతంత్ర దేశానికే ప్రజలు మొగ్గు చూపారు. పపువా న్యూగినియా పార్లమెంట్ దీనికి ఆమోదం తెలపాల్సి ఉంది. ఈ ద్వీప జనాభా మూడు లక్షలు. వీరిలో ఎక్కువమంది మెలనేసియా తెగకు చెందినవారు. స్థానిక భాష టోక్‌పిసిన్.

# ౨. సదస్సులు - సమావేశాలు

¤ స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో కాప్-25 పేరుతో జరిగిన వాతావరణ సదస్సు ముగిసింది. ఐరాస ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వాతావరణ చర్చల్లో కర్బన మార్కెట్లపై ప్రపంచ దేశాలు ఒక అంగీకారానికి రావడంలో విఫలమయ్యాయి. 2015 నాటి పారిస్ ఒప్పందంలో పేర్కొన్న లక్ష్యాలకు అనుగుణంగా గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించుకోవడంపై చర్చించేందుకు డిసెంబరు 2న ఈ సదస్సును ప్రారంభించారు.

SmartPrep.in

# 10.క్రీడలు

¤ ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో రష్యాకు చెందిన లాగ్‌నో కేథరినా టైటిల్ గెలుచుకుంది. ప్రపంచ క్లాసిక్ టోర్నీ విజేతగా నిలిచిన మాగ్నస్ కార్ల్‌సన్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నీల్లో కూడా టైటిల్ గెలుచుకుని హ్యాట్రిక్ సాధించాడు.

¤ ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కోనేరు హంపి స్వర్ణ పతకం సాధించింది. రష్యాలోని మాస్కోలో జరిగిన ఈ టోర్నీలో చైనాకు చెందిన లీ టింగ్‌జీని ఓడించిన హంపి టైటిల్ దక్కించుకుంది. భారత్ తరఫున మహిళల విభాగంలో ఇదే తొలి ప్రపంచ టైటిల్. 2015లో మహిళల ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం, 2019 ఫిడే మహిళల గ్రాండ్ ప్రిలో స్వర్ణం సాధించిన హంపికి ఇదే తొలి ప్రపంచ టైటిల్. పురుషుల ర్యాపిడ్ విభాగంలో మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే) టైటిల్ గెలుచుకున్నాడు. అతడికి ఇది మూడో ప్రపంచ ర్యాపిడ్ టైటిల్.

¤ రష్యాలోని మాస్కోలో జరిగిన ప్రపంచ రా పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత అథ్లెట్ రోమా షా 2 పసిడి, 2 రజత పతకాలను గెలుచుకుంది. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన రోమా సోదరుడు అభిషేక్ కూడా కాంస్య పతకాన్ని సాధించాడు. 22 దేశాలు పాల్గొన్న ఈ పోటీల్లో భారత మహిళల తరఫున రోమా ఒక్కటే ప్రాతినిధ్యం వహించింది.

¤ విజ్డెన్ ఈ దశాబ్దపు క్రికెటర్ల జాబితాలో భారత కెప్టెన్ విరాట్ కోహ్లికి స్థానం లభించింది. గత పదేళ్ల కాలంలో విరాట్ అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌గా పేరుగడించాడు. 31 ఏళ్ల కోహ్లి ఈ దశాబ్ది విజ్డెన్ టెస్టు, వన్డే జట్లలోనూ చోటు దక్కించుకున్నాడు. విరాట్‌తో పాటు డేల్ స్టెయిన్, ఏబీ డివిలియర్స్ (దక్షిణాఫ్రికా), స్టీవ్ స్మిత్, అలిస్ పెర్రీ (ఆస్ట్రేలియా, మహిళా క్రికెటర్) విజ్డెన్ ఈ దశాబ్ది క్రికెటర్ల జాబితాలో ఉన్నారు. అన్ని ఫార్మాట్లలో కలిసి 70 సెంచరీలు సాధించిన విరాట్ (21,444) అత్యధిక అంతర్జాతీయ పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్ జాబితాలో సచిన్ (34,357), రికీ పాంటింగ్ (27483) తర్వాతి స్థానంలో ఉన్నాడు.

¤ భోపాల్‌లో జరిగిన జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో హరియాణాకు ప్రాతినిధ్యం వహిస్తున్న 17 ఏళ్ల మను సీనియర్, జూనియర్ విభాగాల్లో నాలుగు స్వర్ణ పతకాలు సొంతం చేసుకుంది. 10 మీటర్ల ర్యాపిడ్ పిస్టల్ సీనియర్ విభాగం ఫైనల్లో మను (243) అగ్రస్థానంలో నిలిచింది. హరియాణాకే చెందిన 17 ఏళ్ల అనీష్ కూడా సీనియర్, జూనియర్ విభాగాల్లో నాలుగు స్వర్ణాలు నెగ్గాడు. సీనియర్ 25 మీటర్ల ర్యాపిడ్ వ్యక్తిగత విభాగంలో పసిడి గెలిచిన అనీష్ జూనియర్ విభాగంలోనూ అగ్రస్థానంలో నిలిచాడు.

¤ టీమ్ ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో 928 పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. స్టీవ్ స్మిత్ (911) రెండో స్థానంలో, కేన్ విలియమ్సన్ (864) మూడో స్థానంలో ఉన్నారు. పుజారా నాలుగో స్థానాన్ని నిలబెట్టుకోగా, రహానె ఓ

ర్యాంకును కోల్పోయి ఏడో స్థానంలో, రోహిత్ శర్మ 15వ స్థానంలో ఉన్నారు. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో బుమ్రా ఆరో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ 360 పాయింట్లతో మొదటి స్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియా (216) రెండో స్థానంలో, పాకిస్థాన్ (80) మూడో స్థానంలో ఉన్నాయి.

¤ ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీని 7.10 కోట్ల ఆస్ట్రేలియన్ డాలర్లకు పెంచారు. మన కరెన్సీలో ఇది రూ.350 కోట్లు. గత ఏడాది రూ.308 కోట్లతో పోలిస్తే 13.6 శాతం పెరిగింది. ఇకపై పురుషుల, మహిళల సింగిల్స్ విజేతలకు రూ.20 కోట్లు (41.20 లక్షల ఆసీస్ డాలర్లు) ఇవ్వనున్నారు. తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ మ్యాచ్‌లను 2020 జనవరి 20 నుంచి మెల్‌బోర్న్ పార్క్‌లో నిర్వహిస్తారు.

¤ ఖతార్ ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ టోర్నీలో మహిళల 64 కేజీల విభాగంలో భారత క్రీడాకారిణి రాఖీ హల్దార్ కాంస్య పతకం సాధించింది.

¤ వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1తో చేజిక్కించుకుంది. కటక్‌లో జరిగిన మూడో వన్డేలో భారత జట్టు 4 వికెట్ల తేడాతో విండీస్‌ను ఓడించింది. మొదట వెస్టిండీస్ 5 వికెట్ల నష్టానికి 315 పరుగులు చేయగా కోహ్లీసేన 48.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విరాట్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, రోహిత్ శర్మ మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డు అందుకున్నారు. కరీబియన్ జట్టుపై భారత్‌కు ఇది వరుసగా పదో వన్డే సిరీస్ విజయం.

¤ మాజీ ప్రపంచ ఛాంపియన్ మీరాబాయి చాను ఖతార్ ఇంటర్నేషనల్ కప్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 49 కేజీల విభాగంలో బంగారు పతకం గెలుచుకుంది.

¤ విశాఖపట్నంలో వెస్టిండీస్‌తో జరిగిన రెండో వన్డేలో భారత్ 107 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట భారత జట్టు 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. తర్వాత విండీస్ 43.3 ఓవర్లలో 280 పరుగుల వద్ద ఆలౌట్ అయ్యింది.

» అంతర్జాతీయ క్రికెట్‌లో వన్డేల్లో రెండుసార్లు హ్యాట్రిక్ సాధించిన తొలి భారత బౌలర్‌గా కుల్‌దీప్ రికార్డు సృష్టించాడు. 2017లో ఈడెన్ గార్డెన్స్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డేలో అతడు తొలిసారిగా హ్యాట్రిక్ సాధించాడు. అత్యధికంగా మలింగ ఖాతాలో మూడు హ్యాట్రిక్‌లు ఉన్నాయి. వసీం అక్రమ్, సక్లయిన్ ముస్తాక్, చమిందా వాస్, ట్రెంట్ బౌల్ట్ రెండుసార్లు హ్యాట్రిక్ తీసిన బౌలర్లలో ఉన్నారు.

» 2019లో వన్డేల్లో రోహిత్ 7 శతకాలు సాధించాడు. ఒక ఏడాదిలో అత్యధిక వన్డే శతకాలు చేసిన బ్యాట్స్‌మెన్‌లో సచిన్ (1998లో 9) అతడి కంటే ముందున్నాడు.

¤ భారత యువ షట్లర్ లక్ష్యసేన్ బీడబ్ల్యూఎఫ్ ప్రకటించిన తాజా ర్యాంకింగ్స్‌లో పురుషుల సింగిల్స్‌లో 9 స్థానాలు మెరుగుపరచుకుని 32వ ర్యాంకును సాధించాడు. 18 ఏళ్ల లక్ష్యసేన్ కెరియర్‌లో ఇదే బెస్ట్ ర్యాంక్. సాయి ప్రణీత్ (11), కిడాంబి శ్రీకాంత్ (12), కశ్యప్ (23) తమ ర్యాంకులను నిలబెట్టుకున్నారు. మహిళల్లో పీవీ సింధు, సైనా నెహ్వాల్ వరుసగా 6, 11 ర్యాంకుల్లో నిలిచారు.

¤ దీపక్ పునియా ఈ ఏడాది ప్రపంచ జూనియర్ ఫ్రీస్టయిల్ రెజ్లర్ అవార్డుకు ఎంపికయ్యాడు. 2019లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌గా నిలిచిన 18 ఏళ్ల పునియా ఈ ఘనత సాధించిన తొలి భారత రెజ్లర్‌గా ప్రశంసలు అందుకున్నాడు.

¤ భారత క్రికెట్ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీ ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 928 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత్ (360) మొదటిస్థానంలో నిలిచింది. ఆస్ట్రేలియా (216), శ్రీలంక (80) రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి.

¤ ప్రతిష్ఠాత్మక బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ) స్పోర్ట్స్ పర్సనాలిటీ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు ఇంగ్లండ్ క్రికెటర్ బెన్‌స్టోక్స్ ఎంపికయ్యాడు. బీబీసీ వివిధ రంగాల్లో అసమాన ప్రదర్శన కనబరిచిన వ్యక్తులకు గ్రేట్ బ్రిటన్ తరఫున ఏటా ఈ పురస్కారాలను అందజేస్తోంది.

¤ మాంటెకార్లోలో జరిగిన ఫిడే మొనాకో మహిళల గ్రాండ్ ప్రి చెస్ టోర్నీలో కోనేరు హంపి రజతం గెలుచుకుంది. రష్యా క్రీడాకారిణి అలెగ్జాండ్ర గోర్యాచ్కినాపై విజయం సాధించింది.

¤ ఢాకాలో జరిగిన బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ ఛాలెంజర్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత క్రీడాకారుడు లక్ష్యసేన్ టైటిల్ గెలుచుకున్నాడు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ మలేసియాకు చెందిన లియాంగ్ జున్‌పై విజయం సాధించాడు.

¤ చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన తొలి వన్డేలో వెస్టిండీస్ 8 వికెట్ల తేడాతో భారత్‌పై విజయం సాధించింది.

¤ ముంబయిలోని వాంఖడే మైదానంలో విండీస్‌తో జరిగిన నిర్ణయాత్మక మూడో టీ20లో టీమిండియా 67 పరుగులతో విజయం సాధించింది. 241 పరుగుల లక్ష్యాన్ని ఛేదించాల్సిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. దీంతో భారత్ 2-1 తేడాతో సిరీస్‌ను గెలుచుకుంది. కేఎల్ రాహుల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా, విరాట్ కోహ్లీ మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికయ్యారు.

¤ దక్షిణ ఆసియా క్రీడల్లో 312 (174 స్వర్ణ, 93 రజత, 45 కాంస్యాలు) పతకాలు సాధించిన భారత్ అగ్రస్థానంతో టోర్నీని ముగించింది. ఈ పోటీల చరిత్రలో భారత్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. 2016లో గువాహటితో జరిగిన పోటీల్లో భారత బృందం 309 పతకాలతో (189 స్వర్ణ, 90 రజత, 30 కాంస్యాలు) నెలకొల్పిన రికార్డును అధిగమించినట్లయ్యింది. తాజా పోటీల్లో ఆతిథ్య నేపాల్ 206 పతకాలతో (51 స్వర్ణ, 60 రజత, 95 కాంస్యాలు) రెండో స్థానంలో నిలిచింది. బాక్సింగ్‌లో భారత్‌కు చెందిన వికాస్ కృష్ణన్ (69 కేజీలు), పింకీరాణి (51 కేజీలు), స్పర్శ్ కుమార్ (52 కేజీలు), నరేందర్ (91 కేజీల పైన), సోనియా (57 కేజీలు), మంజు (64 కేజీలు) స్వర్ణాలు సాధించారు. బాక్సింగ్‌లో భారత్ మొత్తం 12 పసిడి పతకాలు గెలిచింది. స్క్వాష్, బాస్కెట్‌బాల్‌లో పురుషుల, మహిళల టీమ్ విభాగాల్లో మన క్రీడాకారులకు స్వర్ణాలు దక్కాయి. 1984లో దక్షిణ ఆసియా క్రీడలు ఆరంభమైనప్పటి నుంచి ప్రతిసారీ భారత్‌దే అగ్రస్థానం.

¤ నేపాల్‌లోని ఖాట్మండూలో జరుగుతున్న దక్షిణ ఆసియా క్రీడల్లో బాక్సర్లు ఆరు స్వర్ణాలు, ఒక రజతం సాధించారు. అంకిత్ (75 కేజీలు), వినోద్ (49 కేజీలు), సచిన్ (56 కేజీలు), గౌరవ్ చౌహాన్ (91 కేజీలు), కలైవాణి (48 కేజీలు), పర్వీన్ (60 కేజీలు) పసిడి పతకాలు, మనీష్ కౌశిక్ (64 కేజీలు) రజతం గెలుచుకున్నారు. రెజ్లింగ్‌లో గౌరవ్ (74 కేజీలు), అనిత షెరోన్ (68 కేజీలు) స్వర్ణం దక్కించుకున్నారు. ఫెన్సింగ్‌లో పురుషుల ఫాయిల్, మహిళల టీమ్ ఇపీ, మహిళల టీమ్ సాబెర్ విభాగాల్లో భారత క్రీడాకారులు పసిడి గెలిచారు. షూటింగ్ ఎయిర్‌పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్లో అనురాజ్, శర్వణ్‌కుమార్ స్వర్ణ పతకం సాధించారు. భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు ఫైనల్లో నేపాల్‌ను ఓడించి, వరుసగా రెండో పసిడి నెగ్గింది. బాస్కెట్‌బాల్‌లో పురుషుల, మహిళల జట్లు స్వర్ణాలు గెలిచాయి. శాగ్ క్రీడల టెన్నిస్‌లో ఇప్పటికే టీమ్ పసిడి నెగ్గిన తెలంగాణ క్రీడాకారిణి సాత్విక సింగిల్స్‌లో కూడా బంగారు పతకం సాధించింది. పురుషుల సింగిల్స్‌లో సాకేత్ మైనేని రజతం గెలుచుకున్నాడు. ప్రస్తుతం భారత్ 294 (159 స్వర్ణాలు, 91 రజతాలు, 44 కాంస్యాలు) పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

¤ బాలీవుడ్ నటుడు సునీల్ శెట్టి జాతీయ డోపింగ్ నిరోధక వ్యవస్థ (నాడా) ప్రచారకర్తగా వ్యవహరించనున్నారు. ఈ ఏడాది జాతీయ డోపింగ్ నిరోధక లేబొరేటరీపై ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా) సస్పెన్షన్ విధించింది. దీంతో అథ్లెట్ల డోప్ నమూనాలను నాడా భారత్ వెలుపల పరీక్షిస్తోంది.

¤ ప్రపంచ డోపింగ్ నిరోధ సంస్థ (వాడా) ఒలింపిక్స్ సహా ఇతర అంతర్జాతీయస్థాయి క్రీడా ఈవెంట్లలో పాల్గొనే అవకాశం లేకుండా రష్యాపై నాలుగేళ్ల నిషేధం విధించింది. ప్రభుత్వ అధికారులు అథ్లెట్ల డోపింగ్ పరీక్షల వివరాలను మార్చినందుకు ఈ నిర్ణయం తీసుకుంది. నిషేధం కారణంగా రష్యా టోక్యో 2020 ఒలింపిక్స్‌తో పాటు 2022లో ఖతార్‌లో జరిగే ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లోనూ

పాల్గొనే అవకాశం కోల్పోయింది. డోపింగ్ కుంభకోణంతో తమపై మచ్చపడలేదని నిరూపించుకున్న అథ్లెట్లు మాత్రం తటస్థ పతాకం కింద ఒలింపిక్స్ తదితర భారీ ఈవెంట్లో పోటీపడవచ్చు. ప్రభుత్వ సహకారంతో అథ్లెట్లు డోపింగ్‌కు పాల్పడ్డట్లు వెల్లడి కావడంతో 2016 ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్ విభాగంలో పోటీపడకుండా రష్యాపై నిషేధం విధించారు.

¤ ఖాట్మాండూలో జరిగిన దక్షిణ ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు 38 పతకాలు (22 స్వర్ణ, 10 రజత, 6 కాంస్యాలు) గెలుచుకున్నారు. మొత్తం మీద 252 పతకాలతో (132 స్వర్ణ, 79 రజత, 41 కాంస్యాలు) భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. రెజ్లింగ్‌లో ఒలింపిక్ కాంస్య పతక విజేత సాక్షి మలిక్ (62 కేజీలు), రవీందర్ (61 కేజీలు), పవన్ కుమార్ (86 కేజీలు), అన్షు (59 కేజీలు) పసిడి సాధించారు.

¤ నేపాల్‌లోని ఖాట్మండూలో జరుగుతున్న దక్షిణాసియా క్రీడల్లో భారత అథ్లెట్లు 29 స్వర్ణాలతో సహా మొత్తం 49 పతకాలు సాధించారు. స్విమ్మర్లు, రెజ్లర్లు, షూటర్లు తమ ప్రతిభను ప్రదర్శించడంతో భారత్ 110 స్వర్ణాలు, 69 రజతాలు, 35 కాంస్యాలతో కలిపి 214 పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. స్విమ్మింగ్‌లో శ్రీహరి నటరాజ్, రిచా మిశ్రా, శివ, మానా పటేల్, చాహత్ అరోరా, లిఖిత్, రుజుతా భట్ స్వర్ణ పతకాలు గెలుచుకున్నారు. రెజ్లింగ్‌లో సత్యవర్త్ కడియాన్, సుమీత్ మలిక్, గురుశరణ్‌ప్రీత్ కౌర్ (మహిళల 76 కేజీలు), సరితా మోర్ (మహిళల 57 కేజీలు) పసిడి పతకాలు సాధించారు. షూటింగ్‌లో అనీశ్ భన్వాలా పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో బంగారు పతకం గెలుచుకున్నాడు. టీమ్ విభాగంలో అనీశ్, భావేశ్, ఆదర్శ్‌సింగ్‌లతో కూడిన భారత జట్టు స్వర్ణం సాధించింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో మెహులీ ఘోష్-యశ్‌వర్ధన్ జోడీకి స్వర్ణ పతకం దక్కింది. వెయిట్ లిఫ్టింగ్‌లో మహిళల 81 కేజీల విభాగంలో సృష్టిసింగ్, 87 కేజీల విభాగంలో అనురాధ స్వర్ణ పతకాలు సాధించారు.

¤ నేపాల్‌లో జరుగుతున్న దక్షిణ ఆసియా క్రీడల్లో తెలుగు షట్లర్ సిరిల్ వర్మ స్వర్ణం గెలిచాడు. బ్యాడ్మింటన్‌లో పురుషుల సింగిల్స్ ఫైనల్లో సిరిల్ మన దేశానికే చెందిన ఆర్యమన్‌పై గెలిచాడు. మహిళల సింగిల్స్‌లో గాయత్రి గోపీచంద్‌పై గెలిచిన అశ్మిత స్వర్ణం దక్కించుకుంది. పురుషుల డబుల్స్‌లో ధ్రువ్- కృష్ణ ప్రసాద్, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్- మేఘన జోడీలు బంగారు పతకాలు సాధించారు. షూటింగ్ మహిళల 10మీ. టీమ్ విభాగంలో ఇషా సింగ్, నివేత, అన్నురాజ్‌తో కూడిన జట్టు పసిడి గెలుచుకుంది. టీటీ పురుషుల, మహిళల సింగిల్స్‌లో తొలి రెండు స్థానాల్లోనూ భారత క్రీడాకారులే నిలిచారు. పురుషుల షాట్‌పుట్‌లో తేజిందర్ స్వర్ణం నెగ్గాడు. ఫెన్సర్లు మూడేసి స్వర్ణాలు, రజతాలు సొంతం చేసుకున్నారు. మహిళల 5 వేల మీటర్ల పరుగులో ప్రీతి లాంబా కాంస్యం గెలుచుకుంది. 81 స్వర్ణాలు, 59 రజతాలు, 25 కాంస్యాలతో కలిపి మొత్తం 165 పతకాలతో భారత్ అగ్రస్థానంలో ఉంది.

¤ హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20లో టీమిండియా 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. భారత్ నాలుగు వికెట్లు కోల్పోయి 18.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

తొలుత విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోర్ చేసింది. టీ20ల్లో అత్యధిక 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'లు గెలుచుకున్న ఆటగాడిగా అఫ్గాన్ ఆటగాడు మహ్మద్ నబీ (12 సార్లు) రికార్డును విరాట్ కోహ్లీ సమం చేశాడు. మూడు టీ20ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది.

¤ మాజీ క్రికెటర్ జీఎస్ లక్ష్మి పురుషుల వన్డేకు మ్యాచ్ రిఫరీగా వ్యవహరించనున్నారు. ప్రపంచకప్ లీగ్-2 టోర్నీ మూడో సిరీస్‌లో భాగంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, అమెరికా మధ్య డిసెంబరు 8న జరిగే తొలి వన్డేలో లక్ష్మి మ్యాచ్ అధికారిణిగా పని చేయనున్నారు. 2019 మేలో ఐసీసీ మ్యాచ్ రిఫరీల ప్యానెల్‌లో చోటు పొందిన 51 ఏళ్ల లక్ష్మి ఒక వన్డేకు రిఫరీగా వ్యవహరించడం ఇదే తొలిసారి. ఆమె స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి.

¤ నేపాల్‌లోని పోకారాలో జరుగుతున్న దక్షిణ ఆసియా క్రీడల్లో స్విమ్మింగ్, ఉషు, వెయిట్‌లిఫ్టింగ్, తైక్వాండో, అథ్లెటిక్స్‌లో భారత్ అథ్లెట్లు పతకాలు గెలుచుకున్నారు. వెయిట్‌లిఫ్టింగ్‌లో మహిళల 45 కేజీల విభాగంలో జిల్లీ, స్నేహ సోరెన్ (49 కేజీలు), బింద్యారాణి (55 కేజీలు) స్వర్ణాలు సాధించారు. పురుషుల 61 కేజీల విభాగంలో సిద్ధాంత్ గొగోయ్ పసిడి గెలిచాడు. ప్రస్తుతం భారత్ 62 స్వర్ణ, 41 రజత, 21 కాంస్య పతకాలతో సహా మొత్తం 124 పతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

¤ ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత కెప్టెన్ విరాట్ కోహ్లి మళ్లీ అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. ప్రస్తుతం విరాట్ ఖాతాలో 928 పాయింట్లు ఉన్నాయి. స్మిత్ (923) రెండోస్థానంలో ఉన్నాడు. పుజారా నాలుగో స్థానంలో, రహానె ఒక స్థానం కోల్పోయి ఆరోస్థానంలో నిలిచారు. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి అత్యుత్తమంగా బుమ్రా అయిదో స్థానంలో నిలిచాడు. కమిన్స్, రబాడ, హోల్డర్ తొలి మూడు స్థానాల్లో కొనసాగుతున్నారు.

¤ దక్షిణ ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు ఒకేరోజు 16 స్వర్ణాలతో సహా మొత్తం 27 పతకాలు గెలిచారు. తెలంగాణ క్రీడాకారిణి శ్రీజ టీటీ మహిళల డబుల్స్‌లో మధురికతో కలిసి స్వర్ణం సాధించింది. ఈ విభాగంతో పాటు పురుషుల డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ స్వర్ణ, రజత పతకాలను భారత క్రీడాకారులే గెలుచుకున్నారు. తైక్వాండోలో భారత్‌కు మూడు స్వర్ణాలతో సహా ఆరు పతకాలు లభించాయి. ఖోఖోలో పురుషుల, మహిళల జట్లు బంగారు పతకాలు గెలుచుకున్నాయి. అథ్లెటిక్స్‌లో కిర్పాల్ (డిస్కస్‌త్రో), లోకేశ్ (లాంగ్‌జంప్), నవ్‌జీత్ (మహిళల డిస్కస్‌త్రో), అర్చన (మహిళల 200మీ.పరుగు), సురేశ్ (పురుషుల 10000 మీ.నడక) స్వర్ణాలు సాధించారు. మొత్తం 34 స్వర్ణాలతో సహా మొత్తం 70 పతకాలతో భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.

¤ నేపాల్‌లోని పోకారాలో జరుగుతున్న దక్షిణ ఆసియా క్రీడల్లో (సాగ్) బ్యాడ్మింటన్‌లో భారత క్రీడాకారులు రెండు స్వర్ణాలు సాధించారు. బ్యాడ్మింటన్ పురుషుల టీమ్ విభాగంలో కిదాంబి శ్రీకాంత్ నేతృత్వంలోని భారత జట్టు ఫైనల్లో శ్రీలంకను ఓడించి పసిడి గెలిచింది. భారత మహిళల జట్టు కూడా లంకను ఓడించింది. పురుషుల ట్రయథ్లాన్ వ్యక్తిగత విభాగంలో ఆదర్శ సినిమోల్ స్వర్ణం గెలిచాడు. మహిళల వ్యక్తిగత ట్రయథ్లాన్ భారత్‌కు చెందిన సరోజిని రజతం, ప్రజ్ఞ కాంస్యం నెగ్గారు.

¤ లఖ్‌నవూలో జరిగిన సయ్యద్ మోదీ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నీలో పురుషుల సింగిల్స్ ఫైనల్లో చైనీస్ తైపీకి చెందిన వాంగ్ వీ భారత ఆటగాడు సౌరభ్‌వర్మపై విజయం సాధించాడు. మహిళల సింగిల్స్‌లో కరోలినా మారిన్ (స్పెయిన్) థాయ్‌లాండ్‌కి చెందిన చైవాన్‌పై నెగ్గింది.

¤ చైనాలోని బీజింగ్‌లో జరిగిన గ్రాండ్‌స్లామ్ ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు బాక్సర్ హుస్సాముద్దీన్ 57 కిలోల విభాగంలో స్వర్ణం సాధించాడు. ఫైనల్లో చైనాకు చెందిన ఝూంగ్ ఝున్‌ను ఓడించాడు.

¤ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని కర్ణాటక గెలుచుకుంది. ఫైనల్లో తమిళనాడును ఒక్క పరుగు తేడాతో ఓడించింది.

¤ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ లూయిస్ హామిల్టన్ అబుదాబిలో జరిగిన అబుదాబి గ్రాండ్ ప్రిలో విజేతగా నిలిచాడు. 34 ఏళ్ల హామిల్టన్‌కు కెరియర్‌లో 84వ టైటిల్ ఇది.

## 11.మరణాలు

¤ బంగ్లాదేశ్ రూరల్ అడ్వాన్స్‌మెంట్ కమిటీ (బీఆర్‌ఏసీ - బ్రాక్) వ్యవస్థాపకుడు ఫజల్ హసన్ అబెద్ (82) మరణించారు. బ్రాక్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థల్లో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది.

¤ దిగంబర కవుల్లో ఒకరిగా పేరొందిన భైరవానందస్వామి (77) మరణించారు. నగ్నముని, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, చెరబండ రాజు, భైరవయ్య, మహాస్వప్న దిగంబర కవులుగా గుర్తింపు పొందారు. వీరు సంయుక్తంగా రచించిన మూడు కవితా సంకలనాలను దిగంబర కవుల పేరుతో ఏకసంపుటిగా ముద్రించారు. 1942 డిసెంబరు 8న పశ్చిమగోదావరి జిల్లా అత్తిలిలో భైరవానంద జన్మించారు.

¤ నవోదయ పబ్లిషర్స్ అధిపతి అట్లూరి రామ్మోహనరావు (86) విజయవాడలో మరణించారు. 1960లో ఆయన నవోదయ పబ్లిషర్స్‌ను స్థాపించారు.

# 12.సైన్స్ అండ్ టెక్నాలజీ

¤ మార్స్ 2020 రోవర్‌ను అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. లాస్ ఏంజెలెస్‌లోని జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీలో ఈ రోవర్‌ను రూపొందించారు. దీన్ని 2020 జులైలో ప్రయోగించనున్నారు. ఈ రోవర్‌లో 23 కెమెరాలు ఉంటాయి. అరుణ గ్రహంపై జీవం ఉందా అనే అంశాన్ని పరిశీలించడానికి ఈ రోవర్‌ను ప్రయోగించనున్నారు.

¤ ధ్వని కంటే 20 రెట్లు ఎక్కువ వేగంతో దూసుకెళ్లే హైపర్‌సోనిక్ క్షిపణులను తయారు చేసిన రష్యా ఈ సామర్థ్యాన్ని సాధించిన తొలి దేశంగా అవతరించింది. అవన్‌గార్డ్ అనే ఈ క్షిపణులు సైనిక దళాల్లో చేరినట్లు ఆ దేశ రక్షణమంత్రి సెర్గెయ్ షోయిగు ప్రకటించారు.

¤ జోధ్‌పుర్ వైమానిక స్థావరంలో జరిగిన కార్యక్రమంలో మిగ్-27 యుద్ధవిమానానికి వాయుసేన సిబ్బంది వీడ్కోలు పలికారు. మిగ్-27లు 1985 నుంచి భారత వైమానిక దళంలో ఉన్నాయి. పైలట్లు దీన్ని 'బహదూర్'గా పిలుస్తారు. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో కీలక పాత్ర పోషించింది.

¤ అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) వచ్చే ఏడాది చేపట్టే మార్స్ మిషన్‌లో ఉపయోగించే రోవర్‌ను ఆవిష్కరించింది. లాస్ఏంజెల్ ్‌స్‌కి సమీపంలోని పాసడేనా జెట్ ప్రొపల్షన్ ల్యాబొరేటరీలో ఈ రోవర్‌కు తుది మెరుగులు దిద్దుతున్నారు. దీనిలో 23 కెమెరాలు, రెండు 'చెవి' లాంటి భాగాలు, ఆరు చక్రాలతో పాటు పలు ఇతర సెన్సర్లు, పరికరాలు అమర్చారు. ఏడు అడుగుల పొడవున్న చేతి లాంటి భాగాలతో పాటు గ్రహంపై రాళ్లను పగలగొట్టేలా డ్రిల్లర్‌ను కూడా పొందుపరిచారు. గ్రహంపై సేకరించిన మట్టి నమూనాల్ని గాలి చొరబడకుండా ప్రత్యేక గొట్టాల్లో భద్రపరిచి వాటిని అదే గ్రహంపై వదిలేసేలా రోవర్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరిగి 2026లో చేపట్టనున్న మరో ప్రయోగంలో వాటిని సేకరించి రాకెట్ ద్వారా వాటిని అంగారక గ్రహం చుట్టూ ఉన్న కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా ప్రణాళికలు రూపొందించారు. అంగారక గ్రహంపై ఒకప్పుడు జీవం ఉండటానికి అత్యధిక ఆస్కారం ఉన్న ప్రాంతాన్ని రోవర్ దిగేందుకు ఎంపిక చేశారు. 'జెజీరో' అనే ఈ ప్రాంతంలో ఒకప్పుడు 500 గజాల లోతున్న సరస్సు ఉన్నట్లు భావిస్తున్నారు. గ్రహంపై వనరులను ఉపయోగించుకొని ఆక్సిజన్ తయారుచేసేలా రూపొందించిన 'మోగ్జి' (మార్స్ ఆక్సిజన్ ఇన్-సిటు రిసోర్స్ యుటిలైజేషన్ ఎక్స్‌పెరిమెంట్) అనే పరికరాన్ని కూడా ఈ రోవర్లో అమర్చినట్లు నాసా శాస్త్రవేత్తలు తెలిపారు.

¤ చైనాకు చెందిన మ్యాజిక్ బెన్ సంస్థ మ్యాగ్1 పేరుతో ప్రపంచంలోనే అతి చిన్న ల్యాప్‌టాప్‌ను రూపొందించింది. దాదాపు A5 కాగితమంత పరిమాణంలో ఉండే ఈ ల్యాప్‌టాప్ బరువు కేవలం 700 గ్రాములు.

¤ అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ- నాసాకు చెందిన జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీ (జేపీఎల్) శాస్త్రవేత్తలు సమయాన్ని కచ్చితత్వంతో చెప్పేలా సరికొత్త డిజైన్‌లో 'ఆప్టికల్ అటామిక్ క్లాక్'ను తీర్చిదిద్దారు. కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులు కూడా ఇందులో పాలుపంచుకున్నారు. తాజా ఆవిష్కరణను శాస్త్రవేత్తలు 'ట్వీజర్ క్లాక్'గా పిలుస్తున్నారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్న రెండు రకాల ఆప్టికల్ అటామిక్ గడియారాల డిజైన్లను మరింత మెరుగుపర్చడం ద్వారా దాన్ని సృష్టించారు. ఒక రకం అటామిక్ గడియారంలో ఒకే ఒక పరమాణువు(అయాన్)ను నియంత్రిస్తుంటారు. మరోదానిలో తటస్థ పరమాణువులు వేల సంఖ్యలో ఆప్టికల్ అల్లికగా ఏర్పడి ఉంటాయి. ట్వీజర్ క్లాక్‌లో లేజర్ ట్వీజర్లు పరమాణువులను నియంత్రిస్తాయి.

¤ బోయింగ్ 'స్టార్‌లైనర్' వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్‌కు) చేరకుండా అర్ధంతరంగా వెనక్కి వచ్చేసింది. అమెరికాలోని న్యూ మెక్సికో ఎడారిలో సురక్షితంగా దిగింది. మానవరహిత స్టార్‌లైనర్‌ను ఫ్లోరిడాలోని కేప్ కనవెరాల్ నుంచి డిసెంబరు 20న ప్రయోగించారు. అయితే అట్లాస్-5 రాకెట్ నుంచి వేరుపడిన కొద్దిసేపటికి వ్యోమనౌకలోని థ్రస్టర్ల ప్రణాళిక ప్రకారం పనిచేయలేదు. దీంతో బోయింగ్ సంస్థ, అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ - నాసా నిర్ణీత సమయం కంటే ముందే దాన్ని వెనక్కి రప్పించాయి.

¤ హైదరాబాద్‌లోని ఏవియేషన్ టెక్నాలజీ కంపెనీ హిందుస్థాన్ యూఏవీ సిస్టమ్స్ (హెచ్‌యూఎస్) రిమోట్ ద్వారా పనిచేసే మానవరహిత హెలికాప్టర్‌ను రూపొందించింది. హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ - అమెరికా రక్షణ భాగస్వామ్య సదస్సులో 'మాయ సీఎస్-50' దీన్ని తొలిసారిగా ప్రదర్శించారు. 50 కేజీల బరువుండే ఈ హెలికాప్టర్ వేగం గంటకు 60 కి.మీ. 10 కేజీల బరువును మోయగలదు. 9 వేల ఫీట్ల ఎత్తు వరకు ఎగరగలదు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ హెలికాప్టర్ సాయంతో అత్యవసరమైతే రిమోట్ ద్వారా లక్ష్యాలపై కాల్పులు జరపవచ్చు.

¤ చైనా దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన రెండో విమానవాహక నౌక 'షాన్డాంగ్'ను ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రారంభించి, నౌకాదళానికి అప్పగించారు.

¤ రక్షణశాఖ బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణికి సంబంధించిన రెండు వర్షన్లను ఒడిశాలోని బాలేశ్వర్‌లో విజయవంతంగా పరీక్షించింది. వీటిలో ఒకటి భూతలం నుంచి, రెండోది గగనతలం నుంచి ప్రయోగించేది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో), భారత వాయుసేన, బ్రహ్మోస్ సంస్థలు సంయుక్తంగా ఈ పరీక్షలు నిర్వహించాయి.

¤ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) పీఎస్ఎల్వీ-సీ48 రాకెట్ ద్వారా 10 ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్వీ) సిరీస్‌లో ఇది 50వ ప్రయోగం. నెల్లూరు జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి నిర్వహించిన ఈ ప్రయోగంతో మన దేశానికి చెందిన రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ (రీశాట్-2బీఆర్1) ఉపగ్రహంతోపాటు విదేశాలకు చెందిన 9 ఉపగ్రహాలను (అమెరికా - 4, ఇజ్రాయెల్-1, ఇటలీ-1, జపాన్-1) నిర్ణీత కక్ష్యల్లోకి ప్రవేశపెట్టారు. రీశాట్-2బీఆర్1 బరువు 628 కిలోలు. ఇది వ్యవసాయం, అటవీ, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో సేవలు అందిస్తుంది. దీని జీవితకాలం అయిదేళ్లు. తాజాగా షార్ నుంచి 75వ ప్రయోగాన్ని నిర్వహించారు.

» వాణిజ్యపరంగా ఇస్రో 319 విదేశీ ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది.

» పీఎస్ఎల్వీ రాకెట్ ఇస్రో వాణిజ్య విభాగానికి వెన్నెముక లాంటిది. దిగువ భూకక్ష్యలో వాణిజ్య ఉపగ్రహాలను ప్రవేశపెట్టడం దీని ప్రత్యేకత. దీనిలో తొలి రాకెట్‌ను 1993 సెప్టెంబరు 20న ప్రయోగించారు. ఇది లక్ష్యాన్ని చేరుకోవడంలో విఫలమైంది. ఆ తర్వాత దాదాపు 36 ప్రయోగాలు విజయవంతమయ్యాయి. ఇండియన్ రీజనల్ నేవిగేషన్ శాటిలైట్ రోదసీలోకి చేర్చేందుకు ప్రయోగించిన సీ39 విఫలమైంది. ఇది 2017లో జరిగింది. ఆ తర్వాత మళ్లీ ఇస్రోకు పీఎస్ఎల్వీ నుంచి ఎటువంటి వైఫల్యాలు ఎదురుకాలేదు.

» పీఎస్ఎల్వీ పేరిట నమోదైన మరో ఘనత: సీ 37 ప్రయోగంలో ఒకేసారి 104 చిన్న ఉపగ్రహాలను రోదసి కక్ష్యలో ప్రవేశపెట్టింది. మరే ఇతర అంతరిక్ష ప్రయోగ సంస్థ ఇప్పటి వరకు ఈ ఘనతను సాధించలేదు.

¤ జీపీఎస్‌కు బదులుగా భారతదేశం సొంతంగా రూపొందించుకున్న నావిక్ (నేవిగేషన్ విత్ ఇండియన్ కాన్‌స్టిలేషన్)కు యూఎస్ కాంగ్రెస్ మిత్ర వ్యవస్థ హోదా ఇచ్చింది. ఈయూ తయారు చేసుకున్న గెలీలియోకు, జపాన్ రూపొందించిన క్యూజీఎస్ఎస్‌తో సమానంగా భారత్ నావిక్ ఈ హోదాను దక్కించుకుంది. రష్యా సొంత నేవిగేషన్ వ్యవస్థ గ్లోనాస్‌కు, చైనాకు చెందిన బైడుకు అమెరికా ఇలా మిత్ర హోదా ఇవ్వలేదు.